నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | శనివారం 25-7-2020 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-201 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :26 | సంచిక: 305 | పేజీలు: 4 | వెల: రూ.1/-

హైదరాబాద్ శివారులో మహింద్రా యూనివర్సిటీ

ఆనంద్ మహీంద్రాతో కలిసి వర్చువల్‌లో ప్రారంభించిన మంత్రి కేటీఆర్

హైదరాబాద్,జూలై24(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో మహింద్రా వర్సిటీ అందుబాటులోకి వచ్చింది. ప్రైవేట్ వర్సిటీలను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం ఈ యూనివర్సిటీకి అనుమతించింది. రాజధాని హైదరాబాద్‌కు సమీపంలోని బహదూర్‌పల్లిలో మహీంద్రా విశ్వవిద్యాలయం శుక్రవారం ప్రారంభమైంది. ఆనంద్ మహీంద్రాతో కలిసి ఐటీ మంత్రి కేటీఆర్ వర్చువల్‌గా యూనివర్సిటీని ప్రారంభించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. వర్సిటీ రూపకల్పనలో ఆనంద్ మహీంద్రా క్రియాశీలక పాత్ర వహించారని కొనియాడారు. ఈ యూనివర్సిటీ అంతర్జాతీయ ప్రమాణాలను నెలకొల్పుతుందన్నారు. మహీంద్రా వర్సిటీ ఇన్నోవేషన్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి సూచించారు. వర్సిటీ ప్రారంభం సందర్భంగా మహీంద్రా గ్రూపునకు కేటీఆర్ అభినందనలు తెలిపారు. ఆనంద్ మహీంద్రా మాట్లాడుతూ.. నూతనంగా యూనివర్సిటీని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. భావితరాలకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి 8 మంది భారతీయుల్లో ఒకరు మాత్రమే కాలేజీకి వెళ్తున్నారు. ఇప్పుడు నలుగురిలో ఒకరు కాలేజీకి వెళ్లేలా చేయాలన్నారు. విదేశాల్లో చదువుకునే భారతీయ విద్యార్థుల కోసం 1950ల్లోనే కేసీ మహీంద్రా స్కాలర్‌షిప్‌లు ఇవ్వడం జరిగిందని ఆయన గుర్తు చేశారు.

మహీంద్రా యూనివర్సిటీకి ఆనంద్ మహీంద్రా వీసీగా వ్యవహరించనున్నారు. 130 ఎకరాల విస్తీర్ణంలో వర్సిటీని ఏర్పాటు చేశారు. ఈ విశ్వవిద్యాలయంలో డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీ స్థాయిలో మేనేజ్‌మెంట్, మీడియా, లా, ఎడ్యుకేషన్, లిబరల్ ఆర్ట్స్, డిజైన్ కోర్సులను ఆఫర్ చేయనున్నారు.

యూత్ ఐకాన్ కేటీఆర్ : మంత్రి పువ్వాడ

హైదరాబాద్,జులై 24: ఐటీ, పురపాలక, శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు రాజకీయాల్లో ఓ కొత్త ట్రెండ్ సెట్టర్ అని, యూత్ ఐకాన్ గా అందరిని ఆకర్షిస్తు రాష్ట్ర ప్రగతికి తన వంతు కృషి చేస్తున్న కర్య దక్షుడని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. కేటీఆర్ జన్మదినం సందర్భంగా శుక్రవారం ప్రగతి భవన్లో మంత్రి కేటీఆర్ ను కలిసి మొక్క ను అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. కేటీఆర్ మంత్రిగా, టీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా సక్సెస్ అయ్యారన్నారు. ఇప్పుడు రాజకీయాల్లోకి రావాలనుకునే యూత్‌కి కేటీఆర్ ఐకాన్ గా మారారన్నారు. సంప్రదాయ రాజకీయాలకు భిన్నంగా తనదైన శైలిలో కేటీఆర్ తన కార్యదక్షతను చాటుకుంటున్నారని కొనియాడారు. ఆయన రాజకీయ జీవితం సుదీర్ఘంగా సాగాలని, నిండూ నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

యూత్ ఐకాన్ మంత్రి కెటిఆర్

జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పువ్వాడ

హైదరాబాద్,జూలై24(ఆర్ఎన్ఎ): ఐటీ, పురపాలక, శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు రాజకీయాల్లో ఓ కొత్త ట్రెండ్ సెట్టర్ అని, యూత్ ఐకాన్‌గా అందరిని ఆకర్షిస్తూ రాష్ట్ర ప్రగతికి తన వంతు కృషి చేస్తున్న కార్యదక్షుడని రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. కేటీఆర్ జన్మదినం సందర్భంగా శుక్రవారం ప్రగతి భవన్‌లో మంత్రి కేటీఆ÷-ను కలిసి మొక్కను అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. కేటీఆర్ మంత్రిగా, టీఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడిగా సక్సెస్ అయ్యారన్నారు. ఇప్పుడు రాజకీయాల్లోకి రావాలనుకునే యూత్‌కి కేటీఆర్ ఐకాన్‌గా మారారన్నారు. సంప్రదాయ రాజకీయాలకు భిన్నంగా తనదైన శైలిలో కేటీఆర్ తన కార్యదక్షతను చాటుకుంటున్నారని కొనియాడారు. ఆయన రాజకీయ జీవితం సుదీర్ఘంగా సాగాలని, నిండూ నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ,ఎంపీ నామా నాగేశ్వరరావు , మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి , ఎమ్మెల్యే ఉపేందర్ రెడ్డి , హైదరాబాద్ మేయర్ బొంతు రామ్మోహన్, గాయత్రి రవి తదితరులు ఉన్నారు. అంతకుముందు కెసిఆర్ జన్మదినం సందర్భాన్ని పురస్కరించుకుని నగరంలోని యూసుఫ్‌గూడలోని కోట్ల విజయ్ భాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్, స్థానిక ప్రజాప్రనిధులు పాల్గొన్నారు.

కారు డ్రైవర్‌కు పాజిటివ్

హోం ఐసోలేషన్‌కు వెళ్లిన కవిత

హైదరాబాద్,జూలై24(ఆర్ఎన్ఎ): నిజామాబాద్ మాజీ ఎంపీ, ముఖ్యమంత్రి కుమార్తె కల్వకుంట్ల కవిత స్వీయ నిర్బంధంలోకి వెళ్లారు. ఆమె వద్ద పనిచేసే డ్రైవర్‌కు కరోనా పాజిటివ్‌గా తేలడంతో వైద్యుల సూచనల మేరకు ఆమె హోం ఐసోలేషన్‌లోకి వెళ్లారు. మందస్తు జాగ్రత్తలో భాగంగానే ఆమె క్వారెంటైన్ పాటిస్తున్నట్లు కవిత సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. కాగా తెలంగాణలో ఇప్పటికే పలువురు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు కరోనా బారినపడిన విషయం తెలిసిందే. నిజామాబాద్‌కుచెందిన మేయర్ దంపతులు, ఇద్దరు ఎమ్మెల్యేలకు ఇప్పటికే కరోనా పాజిటివ్ రాగా వారు చికిత్సలో ఉన్నారు. మరోవైపు రాష్ట్రంలో కరోనా వైరస్ కేసుల సంఖ్య 50 వేలు దాటింది.

చెక్ ఇన్ మాస్టర్ యాప్ ప్రవేశ పెట్టిన రైల్వే

ముంబై,జూలై24(ఆర్ఎన్ఎ): కరోనా నేపథ్యంలో రైల్వే ప్రయాణికుల టికెట్ల తనిఖీకి సెంట్రల్ రైల్వే ముంబై డివిజన్ ఒక యాప్‌ను ప్రవేశపెట్టింది. 'చెక్‌ఇన్ మాస్టర్' పేరుతో రూపొందించిన ఈ యాప్ ద్వారా రైల్వే టీసీలు ప్రయాణికుల వద్ద ఉన్న టికెట్లను ముట్టుకోకుండా తమ మొబైల్స్‌లోని ఈ యాప్ ద్వారా వాటిని తనిఖీ చేస్తున్నారు. రైల్వే టికెట్లపై ముద్రించే బార్ కోడ్, క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి వాటిని తనిఖీ చేస్తున్నారు. ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్ స్టేషన్‌లో ఈ విధానాన్ని పాటిస్తున్నారు. టికెట్లు తనిఖీ చేసే రైల్వే సిబ్బందికి కరోనా వైరస్ వ్యాపించకుండా ఉండేందుకు ఈ యాప్‌ను ప్రవేశపెట్టినట్లు సెంట్రల్ రైల్వే ముంబై డివిజన్ ప్రజా సంబంధాల విభాగం తెలిపింది.

రాష్ట్రవ్యాప్తంగా కెటిఆర్ జన్మదిన వేడుకలు

హైదరాబాద్,జూలై24(ఆర్ఎన్ఎ): టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, యువతకు మార్గదర్శి మంత్రి కేటీఆర్ జన్మదినోత్సవాన్ని టీఆర్ఎస్ శ్రేణులు రాష్ట్ర వ్యాప్తంగా వేడుకగా జరుపుకున్నారు. కేకులు కట్ చేసి, మొక్కలు నాటి మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నిత్యకృషీవలుడు, పేదల పెన్నిది కేటీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని పలు దేవాలయాల్లో పూజలు చేశారు. మంత్రి బర్త్ డే సందర్భంగా ఆయ నియోజకవర్గాల్లో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు మొక్కలు నాటి, రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

కెటిఆర్‌కు ఎర్రబెల్లి శుభాకాంక్షలు

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కెటిఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేటీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పర్వతగిరిలోని తన ఇంటి ఆవరణలో దయాకర్‌రావు తన భార్య ఉషాతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ.. అనునిత్యం ప్రజాసేవకే అంకితమయ్యే జననేత కేటీఆర్.. నేటి యువతకు స్ఫూర్తి ప్రదాత అని కొనియాడారు. కేటీఆర్ ప్రజాజీవితం సుదీర్ఘంగా, సులక్షణంగా భావితరాలకు బాసటగా నిలవాలని కోరుకుంటున్నట్టు ఆయన చెప్పారు. ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్లు కేటీఆర్ వర్ధిల్లాలని మనసారా ఆకాంక్షిస్తున్నానని మంత్రి ఎర్రబెల్లి తెలిపారు.

కేక్ కట్ చేసి, మొక్కలు నాటిన అభిమానులు

తండ్రిక తగ్గ తనయుడు : సత్యవతి

తండ్రికి తగిన తనయునిగా, టీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వహణ అధ్యక్షునిగా, ఐటీ, పురపాలక, పరిశ్రమల శాఖామాత్యులుగా రాణించి తెలంగాణ యువతకు ఐకాన్‌గా, పార్టీ నేతలకు మార్గదర్శకులుగా, తెలంగాణ ప్రజల ముద్దుబిడ్డగా పుట్టినరోజు జరుపుకుంటున్న కెటిఆర్‌కు రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రాన్ని ఐటీ ఎగుమతుల్లో నెంబర్ వన్ చేశారు. పరిశ్రమల శాఖామాత్యులుగా టీఎస్ ఐపాస్ తీసుకొచ్చి ప్రపంచంలోనే ఉత్తమమైన ఇండస్ట్రియల్ పాలసీ తీసుకొచ్చారు. పురపాలక శాఖామాత్యులుగా మున్సిపాలిటీలను, కార్పోరేషన్లను అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులుగా దేశంలోనే అత్యధిక పార్టీ కార్యకర్తలు కలిగిన తిరుగులేని శక్తిగా టిఆర్ఎస్ ను మలిచారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అందరికీ తలలో నాలుకల కొనసాగుతున్న ఆయన పది కాలాలపాటు ఆరోగ్యంగా ఉంటూ మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వంలో సహచర మంత్రిగా నిత్యం బంగారు తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయనకు అండగా ఉంటూ ప్రజ సంక్షేమానికి పాటుపడడం గొప్ప అవకాశమన్నారు.

మొక్కలు నాటిన నేతలు

ఆదిలాబాద్ జిల్లా మావల హరితవనంలో ఎమ్మెల్యే జోగు రామన్న, మాజీ ఎంపీ నగేష్ మొక్కలు నాటారు. పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపాలిటీ పరిధిలో మున్సిపాలిటీలో 20వేల మొక్కలు నాటే కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధు. ప్రారంభించారు. ఆసిఫాబాద్ జిల్లాలో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, జిల్లా పరిషత్ అధ్యక్షురాలు కోవ లక్ష్మి టీఆర్ఎస్ కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

నిర్మల్ పట్టణంలోని ఎంసీహెచ్ మెటర్నిటీ హస్పిటల్ లో అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి

ఇంద్రకరణ్ రెడ్డి బాలింతలకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రక్తదాన కేంద్రాన్ని ప్రారంభించారు. అలాగే కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా మొక్కలు నాటారు. యువనేత కేటీఆర్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మంత్రి ఆకాంక్షించారు.

మొక్కలు నాటి శుభాకాంక్షలు

మాహబూబాబాద్ జిల్లాలో పార్టీ శ్రేణులతో కలిసి మొక్కలు నాటిన టీఆర్ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తక్కెళ్లపల్లి రవీందర్ రావు, ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ మొక్కలు నాటారు. ఎమ్మెల్యే పేదలకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా అన్నపురం మండలంలోని కర్రపల్లిలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి మొక్కలు నాటారు. గద్వాల పట్టణంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి విద్యార్థులకు నోట్ బుక్కులు, పెన్నులు పంపిణీ చేశారు. వరంగల్ రూరల్ జిల్లా వర్ధన్నపేట మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మొక్కలు నాటి కేక్ కట్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్ రెడ్డి కేక్ కట్ చేశారు.

నల్లగొండలో మొక్కలు నాటిన నేతలు

టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా టీఆర్ఎస్ ఆధ్వర్యంలో నల్గొండలో ఘనంగా నిర్వహించారు. పట్టణ కేంద్రంలోని సాగర్ క్రాస్ రోడ్ నుంచి బత్తాయి మార్కెట్ వరకు 3,000 మొక్కలను నాటే కార్యక్రమం చేపట్టారు. జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కేకు కట్ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ ఆహో మాలె శరణ్య రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కమిమిషనర్ శరత్ చంద్ర, వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్, జడ్పిటిసీ, ఎంపీపీలు, సీనియర్ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేటీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆస్పత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్లు అందచేసిన మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి.

గ్రీన్ కార్డుల జారీలో ఆలస్యం

నిరసన ర్యాలీ చేపట్టిన ఎన్నారైలు

వాషింగ్టన్,జూలై24(ఆర్ఎన్ఎ): అమెరికాలో గ్రీన్ కార్డుల జారీకి సంబంధించిన కీలక బిల్లు నిలిచిపోవడంపై భారతీయులు నిరసన వ్యక్తం చేశారు. వాషింగ్టన్‌లో 'ఈక్వాలిటీ ర్యాలీ' పేరిట ప్రదర్శన నిర్వహించారు. అమెరికాలో సుదీర్ఘకాలంగా ఉంటున్న వైద్యులు, ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు, ప్రొఫెసర్లు ఇతర ఉద్యోగులు గ్రీన్ కార్డు కోసం చాలా కాలం నిరీక్షించాల్సి వస్తోంది. దీంతో ప్రస్తుత విధానంలో మార్పులు తెస్తూ 'తొలుత వచ్చిన వారికి ప్రాధాన్యం' విధానంతో గ్రీన్ కార్డులు జారీ చేయాలని నిర్ణయించారు. దీనికి సంబంధించి 'ఫెయిర్‌నెస్ ఫర్ హై స్కిల్డ్ ఇమ్మిగ్రంట్స్ యాక్ట్' పేరిట బిల్లును తీసుకువచ్చారు. అయితే దీన్ని డెమొక్రటిక్ పార్టీకి చెందిన సెనెటర్ డిక్ దర్బిన్ వ్యతిరేకించడంతో బిల్లు నిలిచిపోయింది. ఆయన తీరుకు నిరసనగా భారతీయ హెచ్-1బీ వీసాదారులు ఆందోళన చేపట్టారు. భారతీయులపై ఉన్న ద్వేషాన్ని వదులుకోవాలని ప్లకార్డులు ప్రదర్శిస్తు నినాదాలు చేశారు. ఎన్నో ఏళ్లుగా అమెరికాలో ఉంటూ దేశ ఆర్థిక వృద్ధికి కృషి చేస్తున్న వారికి గ్రీన్ కార్డుల జారీని అడ్డుకోవడం అన్యాయమన్నారు. ఆశ్రయం కోసం దేశంలోకి అక్రమంగా వచ్చిన మైనర్లకు కల్పించే అన్ని హక్కుల్నీ చట్టబద్ధంగా దేశంలోకి వచ్చిన మైనర్లకు కూడా కల్పించాలన్నారు.

ప్లాస్మా డోనర్లకు సిపి అభినందనలు

-మరింతమంది ముందుకు రావాలని పిలుపు

హైదరాబాద్,జూలై24(ఆర్ఎన్ఎ): దేశంలో కరోనా కేసులు భారీగా పెరుగుతున్నాయి. అయితే కరోనా నుంచి కోలుకున్న వ్యక్తులు ఎ÷-లాస్మా దానం చేయాలని ప్రభుత్వాలు పిలుపునిస్తున్నాయి. ప్లాస్మా దానం చేయడం వలన మరికొంతమంది ఈ కరోనా నుండి కోలుకునే అవకాశం ఉంటుంది. అయితే అలా మన తెలంగాణాలో ప్లాస్మా దానం చేసిన వారిని సైబరాబాద్ కమిషనర్, ఇతర పోలీస్ అధికారులు కలిసి సన్మానించారు. సైబరాబాద్ కమిషనర్ సజ్జనార్ మాట్లాడుతూ.. కరోనా క్రిటికల్ కండీషన్‌లో ఉన్న వారిని కాపాడుకునేందుకు ప్లాస్మా ఎంతో ఉపకరిస్తోంది. ఇప్పటివరకు మన దగ్గర 26 మంది ప్లాస్మా దాతలు ముందుకు వచ్చారు. కరోనాను జయించి రికవరీ కావడమే కాక ఇతరుల కోసం ప్లాస్మా ఇవ్వడం అభినందనీయం. అందులో ఇద్దరు యువకులు శ్రీకాంత్, కిరణ్ రెండు సార్లు ప్లాస్మా ఇచ్చారు అని తెలిపారు. అయితే 26 మంది నుండి ప్లాస్మా తీసుకొని 50 మందికి ఇచ్చినట్లు తెలిపిన ఆయన.. ఎన్నో అపోహల మధ్య ప్లాస్మా ఇస్తున్నారు. అలా కాకుండా ప్లాస్మా డొనేట్ చేయడానికి కరోనా నుండి కోలుకున్న వారు ఏ విధమైన భయం లేకుండా ముందుకు రావాలి అని సిపి పిలుపునిచ్చారు.

సైబరాబాద్,రాచకొండ పరిధిలో రోగులకు అందుబాటులోఉండేలా అంబులెన్స్ సర్వీసులను తీసుకుని వచ్చిన సందర్భంగా జిరగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న సిపి సజ్జన్నార్

డీజిల్‌ను జిఎస్టీ పరిధిలోకి తేవాలి

తమిళనాడులో లారీ అసోసియేషన్ ఆందోళన

చెన్నై,జూలై24(ఆర్ఎన్ఎ): డీజిల్‌ను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని తమిళనాడు లారీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు యశ్ యువరాజ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డీజిల్ ధర పెంపును నిరసిస్తూ ఆ రాష్ట్ర లారీ యజమానుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం చెన్నైలో ఆందోళన చేశారు. ఈ సందర్భంగా యశ్ యువరాజ్ మాట్లాడుతూ.. డీజిల్‌ను వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు హల్వాతోపాటు వినతి పత్రం పంపుతున్నట్లు తెలిపారు. ఇంధన ధరల పెంపు కారణంగా లారీ డ్రైవర్లు జీవనోపాధి కోల్పోతున్నారని, డీజిల్ ధరల పెంపు కారణంగా కరోనా సమయంలో ప్రతి ఒక్కరిపై భారం పడుతుందని అన్నారు. గత 25 రోజులుగా ధరలు నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి. కష్టకాలంలో ప్రభుత్వం ఖజానా నింపుకోవడంపై దృష్టిపెట్టడం సరికాదన్నారు. డీజిల్ జీఎస్టీ పరిధిలోకి తీసుకొస్తామని కేంద్ర ప్రభుత్వం చెప్పినా ఇప్పటివరకు అమలు చేయలేదని ఆరోపించారు.

కళలకు కాణాచి తెలంగాణ రాష్ట్రం

కళాకారులను ప్రజలకు చేరువ చేసేలా ప్రత్యేక మొబైల్ యాప్ ఆవిష్కరించిన మంత్రి శ్రీనివాస గౌడ్

హైదరాబాద్,జూలై24(ఆర్ఎన్ఎ): తెలంగాణ రాష్ట్రం కళల ఖజానా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతికశాఖ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. రాష్ట్రంలో ఎంతో మంది జానపద, గిరిజన, శాస్త్రీయ, లలిత కళాకారులు ఉన్నారన్నారు.

వారందరికి సంబంధిచిన సమాచారాన్ని ఆన్‌లైన్‌లో అదేవిధంగా మొబైల్ యాప్ ద్వారా ప్రజలకు తెలియజేయనున్నట్లు చెప్పారు. అదేవిధంగా కళాకారులను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ప్రత్యేక మొబైల్ యాప్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. టీ కల్చర్ మొబైల్ యాప్‌ను శ్రీనివాస్ గౌడ్ ఆవిష్కరించారు. ం

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు, కళాకారులను మరింత చేరువ చేయడం కోసం తెలంగాణ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేషన్ సహకారంతో ఈ ప్రత్యేక మొబైల్ యాప్‌ను రూపొం దించారు.

మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా మంత్రి శ్రీనివాస్ గౌడ్ రవీంద్ర భారతిలోని తన కార్యాలయంలో పర్యాటక, సాంస్కృతికశాఖ కార్యదర్శి కె.ఎస్. శ్రీనివాసరాజుతో కలసి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రావతరణ తర్వాత సీఎం సీఎం కేసీఆర్ కళాకారులకు పూర్వవైభవం తీసుకువచ్చేం దుకు చర్యలు చేపట్టారన్నారు. వారి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారన్నారు.

అందులో భాగంగా కళాకారులకు గుర్తింపు కార్డు ఇవ్వడం. మారుమూల ప్రాంతాలలో ఉన్న కళాకారులకు సైతం ఎలాంటి ఇబ్బంది లేకుండా పూర్తి పారదర్శకంగా ఉండేలా ఆన్ లైన్ ద్వారా గుర్తింపు కార్డులను జారీ చేసే విధానం చేపట్టినట్లు తెలిపారు.

కళాకారుల డేటా బేస్ ను రూపొందించి వారి జన్మస్థలం, కళారూ పం, వయస్సు, చదువు, సాధించిన విజయాలు వంటి విషయాలు యాప్ ద్వారా ప్రజలకు, కళాకారుల సమాచారం కోసం ప్రత్యేకంగా టీ కల్చర్ పేరుతో రూపొందించిన ఈ మొబైల్ యాప్ దేశంలోనే మొదటి ప్రయత్నం అన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో ఉండే కళాకారులకు సైతం సులభంగా ఉండేందుకు ఈ మొబైల్ యాప్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అంతేగాక కళాకారులకు గుర్తింపు కార్డు రిజిస్ట్రేషన్ సౌకర్యాన్ని మీ సేవతో అనుసంధానం చేశామన్నారు.

ఐడీ కార్డు కావాలనుకునే కళాకారులెవరైనా తమ వివరాలు, వారి కళా ప్రదర్శన వివరాలు, వారి గురించి పత్రికలలో వచ్చిన కథనాలను మీ సేవ సెంటర్ లలో సమర్పించి 30 రోజులలో తమ గుర్తింపు కార్డులు పొందవచ్చన్నారు. ఈ యాప్ 1 ఆగస్టు, 2020 నుండి అందుబాటులో ఉంటుందన్నారు. కాగా మొదటి కార్డును కవి, కళాకారుడు, జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించిన భాషా సాంస్కృతికశాఖ సంచాలకులు మామిడి హరికృష్ణకు మంత్రి అందజేశారు.

చరిత్రలో నేటినిజం

కం॥ మందస్మిత వదనముతో
నందించెడి నటనమునగని... అద్భుత కళనా
నందమును గురియును...నన
నందిని... కైకాల సత్య నారాయణపై !!

(జులై 25 నటుడు కైకాల సత్యనారాయణ జననం..)

-రాధశ్రీ



సెల్: 9494481210

నేటినిజం
శనివారం 25-7-2020

ఆలన్‌లైన్ క్లాసులతో పిల్లల కంటి చూపుపై ప్రభావం

ఆన్‌లైన్ తరగతుల కారణంగా భవిష్యత్‌లో పిల్లల ఆరోగోయంపై దుష్ప్రభావం చూపే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రధానంగా కళ్లకు తీవ్ర నష్టం కలిగే ప్రమాదం ఉందంటున్నారు. సర్వేంద్రియానాం నయనం ప్రధానం అన్న మన ఆర్యోక్తికి ఆన్‌లైన్ క్లాసులు దెబ్బకొడుతున్నాయి. ఆన్‌లైన్ ద్వారా సున్నితమైన పిల్లల కంటి రెటీనాపై తీవ్ర ప్రభావం చూపనుంది. దీంతో ఇక అద్దాలు లేని పిల్లలను ఊహించుకోవడం కష్టం కానుంది. ఆన్‌లైన్ క్లాసులకు సంబంధించి కేంద్రం మార్గదర్శకాలు విడుదల చేసింది. మన రాష్ట్రంలో ఆన్‌లైన్ తరగతులపై హైకోర్టు పదేపదే రాష్ట్రాన్ని ప్రశ్నించింది. అయితే ఇవన్నీ ఇలా ఉండగానే ఇప్పటికే మన రాష్ట్రంలో ఆన్‌లైన్ క్లాసులు మాత్రం యధావిధిగా సాగుతున్నాయి. అయితే ఈ విషయంలో పిల్లల ఆరోగ్యంపై ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలన్నది మాత్రం వెల్లడించడం లేదు. దీంతో జబర్దస్తీగా నిర్వహిస్తున్నారు. తల్లిదండ్రుల నుంచి బలవంతంగా ఫీజులు వసూలు చేయడం, క్లాసులు నిర్వహించడం యధావిధంగా సాగుతోంది. అయితే క్లాసులు నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలల వారు తమ టీచర్లకు మాత్రం గత ఐదారు నెలలుగా జీతాలు చెల్లించడం లేదు. మరోవైపు ఆన్‌లైన్ క్లాసుల కారణంగా పిల్లలకు కళ్ల సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. గతంలో వారు సెల్ ఫోన్ పడితేనే సహించలేని తల్లిదండ్రులు ఇప్పుడు వారి చేతికి ఫోన్ ఇచ్చి కూర్చోబెడుతున్నారు. దీంతో పిల్లలకు దృష్టి సమస్య రాగలదని అంటున్నారు. ఇకపోతే టీవీలను చూడనీయని పిల్లలను ఇప్పుడు క్లాసుల కోసం టీవీల ముందు కూర్చోబెడుతున్నాం. పిల్లల రెటీనా చాలా సున్నితంగా ఉంటుందని, అందువల్ల వారి కళ్లపై ప్రభావం తీవ్రం ఉండగలదని కంటి నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇలా ఆన్‌లైన్ క్లాసుల వల్ల భవిష్యత్‌లో పిల్లలు మళ్లీ స్కూళ్లకు వెళ్లాలంటే విముఖత చూపే ప్రమాదం ఉందని అంటున్నారు. బోధించడమనేది ఒక కళ అయినట్టే... వినడం కూడా కళే. ఆ లక్షణం వారిని ఉన్నత శిఖరాలకు ఎదిగేలా చేస్తుంది. చదువుకైనా, ఆటలకైనా, ఇతరత్రా కార్య కలాపాలకైనా తోటివారిని కూడ గట్టడం పిల్లలు నేర్చుకుంటారు. ముందురోజు ఇచ్చిన హోంవర్క్ పూర్తి చేసుకోవడం, ఎప్పటికప్పుడు అసైన్‌మెంట్లు చేయడం, రోజూ నిర్ణీత సమయానికల్లా బడికి హాజరుకావడం వంటివి పిల్లలను నియమబద్ధ జీవితంవైపు అడుగులేయిస్తాయి. అనంతర కాలంలో సమాజంలో వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దు తాయి. దురదృష్టవశాత్తూ ఆన్‌లైన్ విద్యాబోధనలో ఇదంతా సాధ్యం కాదు. అవసరమైన మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్లు ఉన్నవారికీ... వాటిని సమకూర్చుకునే స్తోమత లేనివారికీ మధ్య ఎటూ అంతరాలు ఏర్పడుతున్నాయి. అన్నీ సమకూర్చుకోగలిగినవారు సైతం చదువుకునే క్రమంలో పొంద వలసిన జ్ఞానానికి ఆన్‌లైన్ విధానం వల్ల దూరమవుతున్నారు. కొన్ని దశాబ్దాలక్రితం దూరవిద్యా విధానం మొదలైనప్పుడు విద్యారంగ నిపుణుల్లో చాలామంది దాన్ని వ్యతిరేకించడానికి ప్రధాన కారణం ఇదే. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆన్‌లైన్ బోధన తప్పేలా లేదు. పిల్లల్ని బడికి పంపాలంటే తల్లిదండ్రులు బెంబేలు పడుతున్నారు. కరోనా వైరస్ మహమ్మారి పుణ్యమా అని కనీవినీ ఎరుగని రీతిలో నాలుగు నెలలుగా బడులన్నీ తలుపులు మూసుకున్నాయి. పిల్లలంతా వేసవికాలం, వర్షాకాలం తేడా లేకుండా ఇళ్లకే పరిమితమయ్యారు. ఇప్పటికే వారిలో చాలామందికి బడికెళ్తేనే బాగుండునన్న అభిప్రాయంలో ఉన్నారు. కానీ ఈ మహమ్మారి పీడ పోయేదాకా అది సాధ్యమయ్యేలా లేదు. ఇదే అవకాశంగా ఆన్‌లైన్ క్లాసులు పుట్టుకొచ్చాయి. ఎల్‌కెజి నుంచే ఆన్‌లైన్ క్లాసులు మొదలయ్యాయి. నగరాల్లో ఇప్పుడు ఇదో ట్రెండ్‌గా మారింది. ఏ తల్లిని పలకరించినా పిల్లాడికి ఆన్‌లైన్ క్లాసుల గురించి చెబుతున్నారు. కుటుంబంలో ఇప్పుడు

తల్లులకు ఇదో అదనపు భారంగా మారింది. అందుకే ఒకటి రెండు నెలలుగా ఆన్‌లైన్ బోధన అనే మాట వినబడుతోంది. కొన్ని కార్పొరేట్ స్కూళ్లు, కాలేజీలు ఇదే అదునుగా సొమ్ములు పోగేసుకోవచ్చునన్న దురాశతో ఆన్‌లైన్ బోధన మొదలుపెట్టేశాయి. కనుకనే తల్లిదండ్రుల నుంచి, విద్యారంగ నిపుణుల నుంచి ఆన్‌లైన్ బోధనపై మార్గదర్శకాలను విడుదల చేయాలన్న డిమాండు మొదలైంది. ఆలస్యంగానే అయినా కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ వీటిని విడుదల చేసింది. ఆన్‌లైన్ బోధనంటూ మొదలు పెట్టిన పాఠశాలలు, కళాశాలలు మౌలికమైన అంశాలను విస్మరించాయి. తరగతి గదిలో జరిగే బోధన మాదిరే ఆన్‌లైన్‌లోనూ బోధిస్తే సరిపోతుందని అవి భావించాయి. ఎదురుగా ఒక కెమెరా పెట్టుకుని బ్లాక్ బోర్డు ముందు టీచర్ నించుని చెప్తే ఎప్పటిలానే విద్యార్థికి అవగాహన కలుగుతుందని యాజమాన్యాలు అనుకుంటున్నాయి. ఆ మేరకే ఇప్పుడు క్లాసులు నిర్వహణ జరుగుతోంది. ఓ గంట పాటు తమకు తోచింది చెప్పి మూసేస్తున్నారు. కానీ తరగతిలో పిల్లలనుద్దేశించి బోధించడం వేరు... ఆ పిల్లలకే ఆన్‌లైన్‌లో పాఠం చెప్పడం వేరు. పిల్లలు బడికొచ్చి టీచర్ చెప్పే పాఠాలు వినడం, నోట్సు రాసుకోవడంతో పాటు తోటి వారితో కలసిమెలసి ఉండడం వల్ల వచ్చే బోధన వేరుగా ఉంటుంది. తమ తోటివారితో సంభాషణల్లో నిమగ్నమవడం వల్ల పర్సనాలిటీ కూడా పెరుగుతుంది. ఈ క్రమంలో వారికి తమ చుట్టూ వున్న సమాజం గురించి అర్థమవడంతో పాటు మానసికంగా బుద్ధి వికసిస్తుంది. దేన్నయినా నేర్పుగా ఎలా ఎదుర్కొనాలో తెలుస్తుంది. తోటి పిల్లలను వారు అనునిత్యం గమనిస్తారు. ఒక అంశాన్ని వారు అవగాహన చేసుకుంటున్న తీరుకూ, తమ తీరుకూ పోల్చు కుంటారు. మరింత సులభంగా, ప్రభావవంతంగా చదవడం ఎలాగో తెలుసుకుంటారు. టీచర్లు కూడా తమ ముందున్నవారి ముఖకవళికలు గమనిస్తూ ఎవరికి అవగాహన కలుగుతున్నదో, ఎవరిలో ఇంకా సందేహాలున్నాయో పోల్చుకోగలుగుతారు. తాము చెప్పే పాఠంపై పిల్లల్లో ఒక రకమైన ఆసక్తిని, అనురక్తిని కలగజేస్తారు. ఈ క్రమంలో మరింత మెరుగ్గా బోధించడమెలాగో తాము కూడా నేర్చుకుంటారు. అటు విద్యార్థులు సైతం తమకు అర్థమవుతున్న దేమిటో, కానిదేమిటో చెప్పగలిగే సామర్థ్యం అలవర్చుకుంటారు. అయితే ఆన్‌లైన్‌లో అలాంటి అవకాశాలు లేవు. కేవలం బోధన మాత్రమే ఉంటుంది. అది కూడా రికార్డెడ్ అయితే మరింత ఇబ్బందులు తప్పవు. మొత్తంగా ఇవన్నీ ఎలా ఉన్నా పిల్లల ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయన్న నిపుణుల హెచ్చరిక ఆందోళన కలిగిస్తోంది. పిల్లలకు కళ్లు దెబ్బతింటే భవిష్యత్‌లో మరిన్ని ఇబ్బందులు వచ్చే ప్రమాదం ఉంది. దీనికి ప్రత్యామ్నాయాలలు ఆలోచించడం, ఆరోగ్య నిపుణుల సలహాలు తీసుకోవడం వంటివి చేయాలి.

లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్ బేడీ ప్రసంగం

-సభనుంచి వాకౌట్ చేసిన అధికార కాంగ్రెస్

పుదుచ్చేరి,జూలై24(ఆర్ఎన్ఎ): కేంద్ర పాలిత ప్రాంతమైన పుదుచ్చేరి అసెంబ్లీలో లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్ బేడీ మాట్లాడుతుండగా అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేశారు. కరోనా నేపథ్యంలో వాయిదాపడిన బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. అయితే అసెంబ్లీ ప్రారంభం సందర్భంగా ప్రసంగించాల్సిన లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్ బేడీ హాజరుకాలేదు.

దీంతో ఏఐఏడీఎంకే, బీజేపీ ఎమ్మెల్యేలు దీనిపై నిరసన వ్యక్తం చేస్తూ సభ వాకౌట్ చేశారు. మరోవైపు ఆర్థిక శాఖను కూడా చూస్తున్న ముఖ్యమంత్రి నారాయణస్వామి సోమవారమే అసెంబ్లీలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. కాగా, లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్ బేడీ అసెంబ్లీ సమావేశాల ప్రారంభం సందర్భంగా ప్రసంగించకపోవడం, ఆమె ఆమోదం లేకుండానే సీఎం నారాయణస్వామి బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టడంపై ప్రతిపక్ష అన్నాడీఎంకే మండిపడింది. ఈ నేపథ్యంలో కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరి ప్రభుత్వాన్ని రద్దు చేయడంతోపాటు లెఫ్టినెంట్ గవర్నర్‌ను కేంద్రం తొలగించాలని డిమాండ్ చేస్తూ ఏఐఏడీఎంకే ఎమ్మెల్యేలు బుధవారం సభ నుంచి వాకౌట్ చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్ బేడీ శుక్రవారం అసెంబ్లీకి హాజరై ప్రసంగించారు. దీంతో అధికార కాంగ్రెస్ ఎమ్మెల్యేలు నిరసన వ్యక్తం చేసి సభ నుంచి వాకౌట్ చేశారు.

కరోనా అనుమానంతో ఆస్పత్రిలో చేరిన ఎమ్మెల్యే

జైపూర్,జూలై24(ఆర్ఎన్ఎ): కరోనా అనుమానంతో రాజస్థాన్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యే బాబూలాల్ బైర్వా ఆస్పత్రిలోఏరారు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, జలుబు, జ్వరం లాంటి కరోనా సంబంధ లక్షణాలు కనిపించడంతో జైపూర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ ఆస్పత్రిలో చేరారు. కరోనా సోకిందేమోనన్న అనుమానంతో పరీక్షలు చేయించుకుని చికిత్స తీసుకుంటున్నారు. ఎమ్మెల్యే బాబూలాల్ బైర్వా రాజస్థాన్‌లోని కథుమార్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇటీవల ఉపముఖ్యమంత్రి సచిన్ పైలట్ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోట్ ప్రభుత్వంపై తిరుగుబాటు చేయడంతో రాజస్థాన్‌లో రాజకీయ సంక్షోభం తలెత్తింది. దాంతో గెహ్లోట్ వర్గంలో ఉన్న ఎమ్మెల్యే బాబూలాల్ బైర్వా గత రెండు వారాలుగా ఇతర ఎమ్మెల్యేలతో కలిసి ఫెయిర్‌మంట్ హోటల్‌లో బస చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే కరోనా లక్షణాలు కనిపించడంతో ఆస్పత్రిలో చేరారు.

హైకోర్టులో సచిన్ పైలట్‌కు మారోమారు ఊరట

అనర్హతపై స్టే కొనసాగింపు

జయపుర,జూలై24(ఆర్ఎన్ఎ): రాజస్థాన్ రాజకీయాలు గంట గంటకూ మలుపు తిరుగుతూ ఉత్కంఠ రేపుతున్నాయి. తిరుగుబాటు నేత సచిన్ పైలట్ వర్గం ఎమ్మెల్యేలకు హైకోర్టులో మరోసారి ఊరట లభించింది. అనర్హత పిటిషన్లపై యథాతథస్థితి కొనసాగించాలని రాజస్థాన్ హైకోర్టులు తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో రాజస్థాన్ స్పీకర్ జారీ చేసిన నోటీసులను సవాలు చేస్తూ .. తిరుగుబాటు నేత సచిన్ పైలట్ వేసిన పిటిషన్‌పై శుక్రవరాం తీర్పు వెలువడాల్సి ఉండగా.. ఆయన మరో పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో కేంద్రాన్ని కూడా చేర్చాలని దాఖలు చేసిన పిటిషన్‌ను స్వీకరించిన రాజస్థాన్ హైకోర్టు .. విచారణను 15 నిమిషాల పాటు వాయిదా వేసింది. అనంతరం విచారణ కొనసాగించిన హైకోర్టు .. ఈ కేసు విచారణలో కేంద్రాన్ని కూడా చేర్చడంతో తుది తీర్పు ఆలస్యమయ్యే అవకాశముందని, అప్పటి వరకు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై యథాతథ స్థితి కొనసాగించాలని ఆదేశాలు జారీ చేసింది. సచిన్ పైలట్ వర్గీయుల తిరుగుబాటు నేపథ్యంలో కాంగ్రెస్ ఫిర్యాదు మేరకు రాజస్థాన్ స్పీకర్ 19 మంది రెబల్ ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసులను సవాల్ చేస్తూ సచిన్ పైలట్ వర్గం ఎమ్మెల్యేలు హైకోర్టును ఆశ్రయించారు. తీర్పు ఇచ్చే వరకు తిరుగుబాటు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోరాదని హైకోర్టు స్పీకర్‌కు సూచించింది. ఈ ఉత్తర్వులపై స్టే ఇవ్వాలని రాజస్థాన్ శాసనసభ స్పీకర్ సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. స్పీకర్ లేవనెత్తిన అంశాలపై సుదీర్ఘ విచారణ చేపడతామన్న సుప్రీంకోర్టు తదుపరి విచారణను ఈనెల 27కు వాయిదా వేసిన విషయం తెలిసిందే.

ఇంద్రకీలాద్రిపై శ్రావణ సందడి

-వరలక్ష్మీవ్రతాలు ఆచరించిన మహిళలు

విజయవాడ,జూలై24(ఆర్ఎన్ఎ): భక్తుల కొంగుబంగారం, ఇంద్రకీలాద్రి ఇలవేల్పు అయిన అమ్మవారు ఆలయంలో శ్రావణమాస శోభ ప్రారంభమైంది. శ్రావణ మాస తొలి శుక్రవారం భక్తులు అమ్మవారి ప్రత్యేక పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరు కావడంతో ఆలయంలో సందడి నెలకొంది. శ్రావణ మాసం మొదటి శుక్రవారం నుంచే భక్తుల వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించుకుంటూ.. అమ్మవారి దర్శనానికి విచ్చేస్తున్నారు. దుర్గామాతను దర్శించుకోవడంతో ఎంతో ప్రశాంతంగా ఉందని, భక్తి పరవశ్యానికి లోనవుతున్నామని భక్తులు చెబుతున్నారు. కొవిడ్-19 నేపథ్యంలో ఇంద్రకీలాద్రిపై నిబంధనలు పాటిస్తూ భక్తులు అమ్మవారిని దర్శించుకుంటున్నారు. భక్తులు శ్రావణ మాసం అత్యంత శుభ ప్రదం, పవిత్రమైనదిగా భావిస్తారు. మరి ముఖ్యంగా.. మహిళలు శ్రావణం భగవంతుడికి ఇష్టమని భావించి నోములు, వత్రాలు నోచుకుని, అమ్మవారికి విశేషమైన పూజలు నిర్వహిస్తారు. వివాహాలు.. తదితర శుభకార్యలకు ఇది శ్రేష్టమైన మాసం. ఈ శ్రావణ మాస రోజుల్లో నగరంతో పాటు అన్ని ప్రాంతాల్లో పండుగ వాతావరణం చోటుచేసు కుంటుంది. ప్రతి సంవత్సరం ఈ నెలలో అన్ని వ్యాపారాలు జోరందుకుంటాయి. నగరాలు కళకళల లాడుతాయి. అయితే కొవిడ్-19 ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. కరోనా పీడ త్వరగా విరగడ కావాలని భక్తులు దైవాన్ని ప్రార్థిస్తున్నారు. భక్తులు మాస్కులు దరించి, భౌతిక దూరం పాటించేలా ఏర్పాట్లు చేశారు.

మరోమారు మావోయిస్టుల అలజడి

ఇటీవలి ఘటనల నేపథ్యంలో మళ్లీ ఉలికిపాటు
నేటి బంద్ పిలుపుతో మరింత అప్రమత్తం అయిన పోలీసులు

ఆదిలాబాద్,జూలై24(ఆర్ఎన్ఎ): మావోయిస్టులు మళ్లీ జిల్లాలోకి ప్రవేశించారన్ని వార్త ఇటీవల కలకలం రేపింది. డిజిపి మహేందర్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగి పరిస్థితిని సమీక్షించారు. పోలీసులు కూడా కూంబింగ్ చేపట్టారు. దీంతో మళ్లీ అడవిలో అలజడి మొదలయ్యింది. గిరిజన గ్రామాల్లో భయాందోలనలు నెలకొన్నాయి.

గిరిజన ప్రాంతాల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న ఆందోళనా ఉంది. మొత్తంగా వ్యూహ ప్రతి వ్యూహాలతో మావోయిస్టులు, పోలీసులు ముందుకు సాగుతున్నట్లు తెలుస్తోంది. ఒకప్పటి పట్టుకోసం మావోలు ప్రయత్నాలు చేస్తుండగా ఆ వ్యూహాన్ని ఆదిలోనే తిప్పికొట్టేందుకు బహుముఖ వ్యూహాలతో పోలీసులు పథక రచన చేస్తున్నట్లుగా తెలుస్తోంది. మావోయిస్టుల ఎత్తుగడలను చిత్తు చేసేందుకు పోలీసు యంత్రాంగం అన్నిరకాలా సంసిద్ధమవుతోంది. ఆసిఫాబాద్ జిల్లా పరిధి తిర్యాణి అటవీప్రాంతం తొక్కిగూడ వద్ద ఇటీవల జరిగిన పరస్పర ఎదురు కాల్పుల ఘటనతో అటవీప్రాంతం అట్టుడుకుతోంది. మావోయిస్టులు తారస పడినట్లే పడి తృటిలో తప్పించుకోవడాన్ని పోలీసులు జీర్ణించుకోలేక పోతున్నట్లు తెలుస్తోంది. ఐదుగురు సభ్యులతో కూడిన దళం క్షణాల్లో తప్పించుకోవడం సంచలనమైంది. ఈ చర్యతో ఇరువర్గాలు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. గిరిజన యువతను ఆకట్టుకుని పట్టుసాధించాలనే తలంపులో మావోలు ఉన్నట్లు ప్రచారం జరుగుతుండగా, ఎలాగైనా అడ్డుకుని మావోలపై పైచేయి సాధించాలనే కృత నిశ్చయంతో పోలీసు యంత్రాంగం వ్యవహరిస్తోంది. ఎదురు కాల్పుల ఘటన తర్వాత మావోలు కొత్తగా ఏర్పాటు చేసిన ఏరియా కమిటీలు ఒక్కసారిగా తెరమీదకు రావడం, పత్రికల్లో ప్రకటనలు రావడం మారిన పరిస్థితులకు అద్దం పడుతున్నాయి. ఇదే క్రమంలో విప్లవ కవి వరవరరావు, ప్రొఫెసర్ సాయిబాబాలను జైలులో నుంచి విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25న మావోయిస్టుపార్టీ రాష్ట్రబంద్‌కు పిలుపునివ్వడం మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈక్రమంలో ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లో బంద్ ప్రభావం ఏమేరకు ఉంటుందనేది చర్చనీయాంశమైంది. తెలంగాణ రాష్ట్ర కమిటీ సిపిఐ మావోయిస్టు పేరుతో వెలసిన ఈ పోస్టర్లలో.. విరసం నేత వరవరరావు, వికలాంగుడైన సాయిబాబాలతో పాటు మిగతా 12 మందిని విడుదల చేయాలంటూ డిమాండ్ చేశారు. వారిపై పెట్టిన కేసులని ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25న తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చారు. అంతేకాకుండా అడవుల నుంచి గ్రేహౌండ్స్ బలగాలను ప్రభుత్వం తక్షణమే ఉప సంహరించుకోవాలని లేఖలో పేర్కొన్నారు. ఇదిలావుంటే మావోయిస్టులను జిల్లా అటవీ ప్రాంతం నుంచి తరిమి వేస్తామని, వారి ఆగడాలను తిప్పి కొట్టేందుకు పోలీసు దళాలు విస్తృత చర్యలు చేపడుతున్నట్లు కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ విష్ణు వారియర్ తెలిపారు. ఇప్పటికైనా మావోయిస్టులు తమ తీరును మార్చుకుని ఆయుధాలు వదిలి జనజీవన స్రవంతిలో కలవాలని కోరారు. వెంటనే లొంగిపోయిన వారికి అన్ని విధాలా జీవనోపాధికి సహకరిస్తామని, కుటుంబంతో కలిసి సంతోషంగా జీవించవచ్చని పేర్కొన్నారు. మావోయిస్టులకు ప్రజలు ఎవరు సహకరించవద్దని, వారి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలపాలని కోరారు. సమాచారం తెలిపిన వారికి వారి వివరాలు గోప్యంగా ఉంచడంతో పాటు వారికి తగిన బహుమతులు ఇస్తామని పేర్కొన్నారు. మొత్తంగా ఇప్పుడు ఏం జరుగుతుందన్న ఉత్కంఠ నెలకొంది.

అభివృద్ధి పనులు వేగవంతం చేయండి : మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి ,జులై 24: జిల్లా దవాఖానను వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. దవాఖానలో అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అనంతరం కలెక్టరేట్ లో వివిధ ప్రభుత్వ పథకాలపై సమీక్ష నిర్వహించారు. వనపర్తి పట్టణ అభివృద్ధి కోసం కావాల్సిన మౌలిక సదుపాయాల గురించి కలెక్టర్ యాస్మిన్ భాషాను అడిగి తెలుసుకున్నారు. జిల్లా దవాఖానలో ఏం కావాలో వివరాలు ఇవ్వాలన్నారు. వెంటిలేటర్లను వినియోగంలోకి తీసుకురండని సూచించారు. కరోనా విపత్తులో వైద్య సిబ్బంది చేస్తున్న సేవలు ఎంతో గొప్పవన్నారు. వైద్యం కోసం వచ్చే ప్రజలకు ఇబ్బంది రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. హరితహారం కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు. అలాగే రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలి. డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. రైతు వేదికల నిర్మాణం వేగవంతం చేసి దసరాకు అన్నీ సిద్ధం చేయాలన్నారు. మున్సిపాలిటీలో ఉన్న ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

అమెరికా చైనాల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం

అమెరికా చర్యలకు ప్రతిగా స్పందించిన చైనా
పరస్పరం కాన్సులేట్ల మూసివేత

బీజింగ్,జూలై24(ఆర్ఎన్ఎ): అమెరికా, చైనా మధ్య ఘర్షణ వాతావరణం రోజురోజుకూ వేడెక్కుతోంది. పోటాపోటీగా దూకుడు ప్రదర్శిస్తున్నాయి. హూస్టన్‌లోని చైనా కాన్సులేట్‌ను మూసివేయాలని ఆదేశించిన అమెరికాకు అదే తీవ్రతతో చైనా శుక్రవారం స్పందించింది. చైనా నైరుతి దిశలోని నగరం చెంగ్డులో ఉన్న అమెరికా కాన్సులేట్ లైసెన్సును రద్దు చేసినట్లు శుక్రవారం ప్రకటించింది. చైనా విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో, చెంగ్డులో ఉన్న అమెరికా కాన్సులేట్ లైసెన్సును రద్దు చేస్తూ తీసుకున్న చర్య చట్టబద్ధమైనది, అవసరమైనది అని పేర్కొంది. అమెరికా అసమంజసంగా తీసుకున్న చర్యలకు న్యాయమైన, అవసరమైన స్పందన అని తెలిపింది. చైనా-అమెరికా మధ్య ప్రస్తుత పరిస్థితి చైనా కోరుకుంటున్నట్లు లేదని, దీనికంతటికీ పూర్తి బాధ్యత అమెరికాదేనని తెలిపింది. ప్రపంచంలో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థలు చైనా, అమెరికా మధ్య అనేక రంగాల్లో ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. అమెరికా మంగళవారం జారీ చేసిన ఆదేశాల్లో హూస్టన్‌లోని చైనా కాన్సులేట్‌ను 72 గంటల్లోగా మూసివేయాలని తెలిపింది. దీంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. మరోవైపు చైనా వ్యవహారంలో గుడ్డిగా ముందుకెళ్లడం తగదని డ్రాగన్‌తో నిర్దిష్ట వ్యూహాలతో అమెరికా సహా మిత్రదేశాలు వ్యవహరిం చాలని అమెరికా విదేశాంగ మంత్రి మైక్ పాంపియో అన్నారు. చైనా కమ్యూనిస్ట్ పార్టీ తన ధోరణి మార్చుకునేలా చేయడం ఇప్పుడు మిగతా ప్రపంచం ముందున్న అంశమని స్పష్టం చేశారు. చైనా హోస్టన్ కాన్సులేట్ మూసివేతపై అమెరికా ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో పాంపియో వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. చైనా సైన్యం పటిష్టంగా మరింత దుందుడుకుగా మారిందని డ్రాగన్ పట్ల అపనమ్మకం, నిర్ధారించుకునే ధోరణితోనే ఉండాలని చెప్పారు. 1980ల్లో సోవియట్ యూనియన్ పట్ల అప్పటి అమెరికా అధ్యక్షుడు రొనాల్డ్ రీగన్ 'విశ్వసించు అయితే నిర్ధారించు' అనే విధానం అనుసరించిన తీరును గుర్తుచేస్తూ పాంపియో ఈ వ్యాఖ్యలు చేశారు. మన విధానాలు..ఇతర స్వేచ్ఛాయుత దేశాలు పతనమవుతున్న చైనా ఆర్థిక వ్యవస్థ పునరుత్తేజానికి ఊతమిస్తుంటే తనకు చేయూతనిస్తున్న చేతులను నరకాలని బీజింగ్ చూస్తోందని డ్రాగన్ తీరుపై మండిపడ్డారు. చైనా చర్యలు మన ప్రజలకు, మన సంపదకు ముప్పుగా పరిణమిస్తున్న క్రమంలో స్వేచ్ఛను కాంక్షించే దేశాలు డ్రాగన్ తీరు మారేలా నిర్దిష్ట పద్ధతుల్లో ముందుకు సాగాలని పిలుపు ఇచ్చారు. స్వేచ్ఛాయుత ప్రపంచం మారనిపక్షంలో కమ్యూనిస్టు చైనా మనల్ని తప్పకుండా మార్చేస్తుందని ఇటీవల తాను చేసిన వ్యాఖ్యలను పాంపియో గుర్తుచేశారు.

కులాంతర వివాహాలకు ప్రోత్సాహకాలు

భారీగా నజరానాను పుంచిన ప్రభుత్వం

హైదరాబాద్,జూలై24(ఆర్ఎన్ఎ): సమాజంలో కులాంతర వివాహాలు సాధారణమయ్యాయి. గతంలో కులం ఒకటే అయినా శాఖ భేదాలతో పెద్దలు సంబంధాలు కుదుర్చుకునేవారు కాదు. తమ శాఖకు చెందిన వారినే పెళ్లి చేసుకోవాలనే పట్టింపు ఉండేది. మారుతున్న పరిస్థితుల్లో అలాంటి పట్టింపులన్నీ పట్టు విడుస్తున్నాయి. కులం, శాఖ భేదమే లేకుండా యువతీ యువకులు కులాంతర వివాహాలు చేసుకుంటున్నారు. అభిరుచులు, అభిప్రాయాలు కలిసినట్లయితే పెద్దలను ఒప్పించి మరీ మనువాడుతున్నారు. పెద్దలు కాదన్న పక్షంలో పోలీసులను ఆశ్రయించి పెళ్లి చేసుకుంటున్నారు. దీంతో ప్రభుత్వం కులాంతర వివాహాలను ప్రోత్సహి స్తోంది. 2011 వరకు కులాంతర వివాహం చేసుకున్న జంటకు ప్రోత్సాహకం రూ.10వేలు ఇచ్చిన ప్రభుత్వం 2012 నుంచి రూ.50వేల చొప్పున అందజేస్తోంది. కులాంతర వివాహాలు చేసుకుంటున్న యువతకు ప్రభుత్వం అండగా నిలబడి ప్రోత్సాహకాలు అందిస్తోంది. వేర్వేరు కులాలకు చెందిన యువతీ యువకులు పెళ్లి చేసుకుంటే వారి వివాహానికి సంబంధించిన ఆధారాలతో జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకుల కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంది. పూర్తి ఆధారాలనుబట్టి అధికారులు తవిచారణ చేసి ప్రోత్సాహకాలకు అర్హులుగా గుర్తించి ప్రభుత్వానికి నివేదిస్తారు. తర్వాత జంటలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుంది. కులాంతర వివాహాల ప్రోత్సాహకాలపై యువతకు అవగాహన కల్పిస్తున్నారు. పెళ్లి చేసుకుని ప్రోత్సాహకాల కోసం దరఖాస్తు చేసుకున్న వెంటనే వాటిని పరిశీలిస్తున్నారు.. అర్హులైన జంటలను గుర్తించి తక్షణమే ప్రభుత్వానికి నివేదికలు అందించి ప్రోత్సాహకాలు మంజూరయ్యేలా చూస్తున్నారు. కుల రహిత సమాజాన్ని నిర్మించడంతోపాటు అంతరాలను చెరిపేయాలనే లక్ష్యంతో కులాంతర పెళ్లిళ్లు చేసుకున్న దంపతులకు నగదు ప్రోత్సాహకాలు అందిస్తోంది. ప్రస్తుత సమాజంలో యువతీ యువకుల కులాంతర వివాహ నిర్ణయానికి తల్లిదండ్రులు అడ్డు చెప్పకపోవడం, ప్రభుత్వం కూడా వీటిని మరింతగా పెంచాలనే ఉద్దేశంతో ప్రోత్సాహక నగదును రూ.50వేల నుంచి రూ.2.50లక్షలకు పెంచింది. దీంతోపాటు ప్రోత్సాహకాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించింది. దీనిని దృష్టిలో పెట్టుకున్న ప్రభుత్వం కులాంతర వివాహం చేసుకున్న జంటలకు నగదు ప్రోత్సాహం అందిస్తూ వస్తోంది. అయితే ఆ ప్రోత్సాహం కల్యాణలక్ష్మి పథకం కన్నా తక్కువగా ఉండటంతో కులాంతర పెళ్లిళ్లు చేసుకున్న జంటలు

కరోనా నివారణకు అదనంగా రూ. 1000 కోట్లు ఖర్చు చేస్తాం

తాడేపల్లి,జులై 24: కరోనా నివారణకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి జగన్ అన్నారు. కరోనా బాధితుల చికిత్స కోసం అదనంగా రూ. 1000 కోట్లు ఖర్చు చేస్తామని, మరో 54 దవాఖానలను ప్రారంభిస్తున్నమని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తంగా 138 దవాఖానల్లో క్రిటికల్ కేర్ సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నమని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో అదనంగా మరో ఐదు దవాఖానల్లో అత్యవసర సేవలను కల్పించేందుకు కృషి చేస్తున్నమని, వాటిలో ఇప్పటికే 3 దవాఖానలు అందుబాటులోకి వచ్చాయని పేర్కొన్నారు. అత్యవసర వైద్య చికిత్సకు అదనంగా 2380 పడకలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కరోనా సమీక్షా సమావేశంలో సీఎం జగన్ ఈ విధంగా వెల్లడించారు.

వచ్చే ఆరు నెలల్లో అదనంగా రూ. 1000 కోట్ల నిధులు ఖర్చు చేస్తామని పేర్కొన్నారు. దవాఖానల్లో మౌలిక వసతులు, సదుపాయాలు, పారామెడికల్ సిబ్బంది, డాక్టర్లు, ఆరోగ్య సిబ్బంది నియామకాల కోసం ఖర్చు చేస్తామని వి వరించారు. అంతేకాకుండా కరోనా పరీక్షలు, క్వారంటైన్ సదుపాయాలన కోసంరాష్ట్ర ప్రభుత్వం ప్రతి రోజు సుమారు రూ. 6.5 కోట్లు వరకు ఖర్చు చేస్తోందని చెప్పారు.

నిమ్మ ధరలపై కీలక నిర్ణయం

రాష్ట్రంలో నిమ్మ ధరలు పడిపోవడంపై ముఖ్యమంత్రి జగన్ సమీక్ష నిర్వహించారు. రైతులకు మేలు చేసేలా కీలక ఆదేశాలు జారీ చేశారు. సత్వరమే ప్రభుత్వం నిమ్మ కొనుగోలు ప్రారంభించి మద్దతు ధర చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రేపటి నుంచి నిమ్మ కొనుగోలు చేపడతామని ఈ సందర్భంగావ్యవసాయ మంత్రి కన్నబాబు విలేకరులకు స్పష్టం చేశారు.

కరోనా చికిత్సల కోసం అదనంగా మరో వేయి కోట్లు

138 ఆస్పత్రుల్లో క్రిటికల్ కేర్ సదుపాయాలు

అందుబాటులోకి అదనంగా 2380 క్రిటికల్ కేర్ బెడ్లు

అమరావతి,జూలై24(ఆర్ఎన్ఎ): రాష్ట్ర వ్యాప్తంగా కరోనా బాధితుల చికిత్స కోసం అదనంగా మరో 54 ఆస్పత్రులు ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తంగా 138 ఆస్పత్రుల్లో క్రిటికల్ కేర్ సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు. క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జరిగిన కోవిడ్ సమీక్షా సమావేశంలో సీఎం వైఎస్ జగన్ ఈ మేరకు వెల్లడించారు. రాష్ట్ర స్థాయిలో అదనంగా మరో 5 ఆస్పత్రుల్లో క్రిటికల్ కేర్ సదుపాయలు కల్పించే దిశగా సాగుతున్నామని, వాటిలో ఇప్పటికే 3 ఆస్పత్రులు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. వచ్చే 6 నెలల్లో అదనంగా రూ.1000 కోట్లు ఖర్చు చేస్తామని అన్నారు. మందులు, ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలు, ఆరోగ్య సిబ్బంది నియామకాల కోసం ఖర్చు చేస్తామని పేర్కొన్నారు. ఇవికాకుండా కోవిడ్ టెస్టులు, క్వారంటైన్ సదుపాయాలకోసం రాష్ట్ర ప్రభుత్వం రోజుకు సుమారు రూ.6.5 కోట్లు చొప్పున ఖర్చు చేస్తోందని తెలిపారు. కోవిడ్ బాధితుల చికిత్స కోసం అదనంగా 2380 క్రిటికల్ కేర్ బెడ్లు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలు, పారామెడికల్ సిబ్బంది, వైద్యుల నియామకం, ఆరోగ్య సిబ్బంది నియామకాల కోసం ఖర్చు చేస్తామని పేర్కొన్నారు. ఇవికాకుండా కోవిడ్ టెస్టులు, క్వారంటైన్ సదుపాయాలకోసం రాష్ట్ర ప్రభుత్వం రోజుకు సుమారు రూ.6.5 కోట్లు చొప్పున ఖర్చు చేస్తోందని తెలిపారు. కాగా, ఏపీలో ఇప్పటి వరకు కరోనా కేసుల సంఖ్య 72,711కి చేరింది. అందు?లో 884 మంది మరణించగా, 37555 మంది పూర్తిగా కోలుకుని డిశ్చార్జ్ అయ్యారు. ప్రస్తుతం 34,272 మంది వేర్వేరు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. రాష్ట్రంలో నిమ్మ ధరలు పడిపోవడంపై సీఎం వైఎస్ జగన్ సమీక్షించారు. రైతులకు మేలు చేసేలా కీలక ఆదేశాలు జారీ చేశారు. వెంటనే ప్రభుత్వమే నిమ్మ కొనుగోలు చేసి మద్దతు ధర వచ్చేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశాలిచ్చారు. శనివారం నుంచి నిమ్మ కొనుగోలు చేపడతామని ఈ సందర్భంగా వ్యవసాయ మంత్రి కన్నబాబు మీడియాకు తెలిపారు. ఏలూరు, గుడివాడతో పాటు నిమ్మ మార్కెట్లలన్నింటిలో కొనుగోలు చేపడుతామని చెప్పారు.

విజయసాయికి కరోనాపై టిడిపి అనుమానాలు

-సిఎం జగన్‌కు దూరంగా ఉండేందుకే అన్న వాసుపల్లి

విశాఖపట్నం,జూలై24(ఆర్ఎన్ఎ): వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి కరోనా బారిన పడి చికిత్స పొందుతున్న క్రమంలో టిడిపి విమర్శలకు పదను పెట్టింది. సిఎం వైఎస్ జగన్‌కు దూరంగా ఉండేందుకే కరోనా అని చెబుతున్నారేమో అని టీడీపీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేశ్ కుమార్ పలు అనుమానాలు వ్యక్తం చేశారు. 'విజయసాయిరెడ్డికి కరోనా వచ్చిందో లేక... సీఎం జగన్‌కు దూరంగా ఉండాలని కరోనా వచ్చిందని చెబుతున్నారేమో..?' అని మీడియా వేదికగా ఆయన అనుమానాన్ని వెలిబుచ్చారు. కరోనా కట్టడి చేయడంలో ప్రభుత్వం, విశాఖ జిల్లా యంత్రాంగం పూర్తిగా విఫలమైందని ఆయన మండిపడ్డారు. ఏపీకి సీఎం జగన్ మోహన్ రెడ్డి మొదటి ముఖ్యమంత్రి అయితే.. శారదా పీఠం స్వరూపానందం స్వామి రెండవ ముఖ్యమంత్రి అని ఆయన వ్యాఖ్యానించారు. శారదా పీఠం పీఠాధిపతి స్వరూపానంద ప్రత్యేక పూజలు చేశాననీ.. కరోనా మే-05కి ముగిసిపోతుందని చెప్పి ఇప్పుడు పీఠానికి తాళం వేసుకున్నారని వాసుపల్లి చెప్పుకొచ్చారు. మద్యం షాపులు తెరిచి విచ్చలవిడిగా అమ్మకాలు జరపడంతో కరోనా మరింత వ్యాప్తి చెందుతోందన్నారు. టీడీపీ పార్టీ కార్యాలయంలో మద్యం బాటిళ్లతో టీడీపీ నేతలు వినూత్న నిరసన చేపట్టారు. కరోనా కారణంగా మృతి చెందిన కుటుంబాలకు 10 లక్షలు ప్రకటించాలని తెలుగు తమ్ముళ్లు డిమాండ్ చేశారు.

విశాఖలో కలెక్టర్ ఉన్నారా..? లేదా..? అర్థం కావట్లేదని ఎమ్మెల్యే మండిపడ్డారు. ముఖ్యమంత్రి జగన్ కరోనాను సీరీయస్‌గా తీసుకోవట్లేదని.. ఆయన నిర్లక్ష్యం వల్లనే కేసులు విపరీతంగా పెరిగిపోతున్నాయని గణేశ్ ఆరోపించారు. కోవిడ్ కేంద్రాల్లో సదుపాయాలు దారుణంగా ఉన్నాయని.. సరైన పౌష్టికాహారం అందట్లేదన్నారు. కేంద్రం ఇస్తున్న 500 రూపాయలు కరోనా బాధిత కుటుంబాలకు అందించాలి. టెస్ట్‌లు అసలు జరగడం లేదు. కరోనా రోగులకు కోవిడ్ ఆస్పత్రులకు తీసుకెళ్లడానికి సరైన వాహన సదుపాయాల్లేవ్. ప్రైవేటు ఆస్పత్రులు కరోనా రోగులను దోచుకుంటున్నాయని మండిపడ్డారు. విశాఖ జిల్లా కలెక్టర్ బాధ్యతగా ఉండాలి. కరోనాకి సంబంధించి వాస్తవ పరిస్థితి తెలుసుకుని తగిన జాగ్రత్తలు

తీసుకోవాలి. వైకాపా నేతలు ఇష్టానుసారంగా తిరిగి కరోనా వ్యాప్తి చేశారు. మద్యం కోసం జనాలు క్యూలో నిలిచి ఉండటం దారుణం. మందు బాబులు వలన వారి కుటుంబాలు కూడా కరోనా బారిన పడుతున్నారు. అసలు ఇటువంటి సమయంలో మద్యం అమ్మకాలు అవసరమా..?. మద్యం షాపులను వెంటనే మూసివేయాలని వాసుపల్లి గణేశ్ కుమార్ డిమాండ్ చేశారు.

జీతాలు పెంచాలంటూ ఆశావర్కర్ల ఆందోళన

బెంగళూరు,జూలై24(ఆర్ఎన్ఎ): కర్ణాటకకు చెందిన ఆశా వర్కర్లు మరోమారు ఆందోళనకు దిగారు. తమ వేతనం పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. దీని కోసం గత కొన్ని రోజులుగా నిరసన తెలుపుతున్నారు. శివమొగ్గ డిప్యూటీ కమిషనర్ కార్యాలయం ఎదుట శుక్రవారం భారీ ఎత్తున నిరసన తెలిపారు. కరోనా నేపథ్యంలో తమ ప్రాణాలను సైతం లెక్క చేయక విధులు నిర్వహిస్తున్న తమకు నెలకు రూ.12,000 జీతం చెల్లించాలని ఆశా వర్కర్లు డిమాండ్ చేశారు. తమ వేతనం పెంచే వరకు నిరసన కొనసాగిస్తామని హెచ్చరించారు. ఆశా వర్కర్లు ఈ నెల 10వ తేదీ నుంచి నిరసన తెలుపుతున్నారు. రెండు వారాలుగా ఆందోళన చేస్తునప్పటికీ అధికారులు స్పందించకపోవడంపై వారు మండిపడుతున్నారు.

ఉమ్మడి జిల్లాలో ఆ కుటుంబాలదే పెత్తనం

పార్టీ ఏదైనా పదవుల కోసం వ్యూహం

కొందరి చేతుల్లో పదవులపై జనాల్లో ఆగ్రహం

రంగారెడ్డి,జూలై24(ఆర్ఎన్ఎ): పార్టీ ఏదైనా అధికారంలో ఉండడమే ఆ కుటుంబం రాజకీయ వ్యూహం. వారంతా ఒకే కుటుంబానికి చెందిన వారే అయినా అధికారంలో ఉండడమెలా అన్నది బాగా ఆలోచించి రాజకీయంగా ఎత్తులు వేస్తుంటారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో కుటుంబ రాజకీయాలు మూడు ఎన్నికలు, ఆరు విజయాలు అన్న విధంగా ఉన్నాయి. ఒకే కుటుంబానికి పదవులు దక్కడం పై అదే పార్టీలో ఉండే ఆశావహులు పార్టీ తీరు పై అసహనం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని కుటుంబాలే రాజకీయంగా పదవులు అనుభవిస్తున్నాయి. దివంగత ఇంద్రారెడ్డి ఉన్నప్పటి నుంచి ఇది కొనసాగుతోంది. తరవాత ఆయన భార్య సబితా ఇంద్రారెడ్డి, మేనల్లుడు పట్నం మహేందర్ రెడ్డి కుటుంబాలు ఈ సూత్రాన్ని బాగా అలవాటు చేసుకున్నారు. టిడిపి అధికారంలో ఉంటే అక్కడా..ఆ తరవాత కాంగ్రెస్‌లో..ఇప్పుడు టిఆర్ఎస్‌లో వీరు మనగలుగుతున్నారు. పార్టీ ఏదైనా సరే కుటుంబ సభ్యులు అందరూ ఉండాల్సిందే. అక్కడితో ఆగిపోకుండా జిల్లాలో, నియోజకవర్గంలో ఏ ఎన్నికలు వచ్చినా ఫ్యామిలీ మెంబర్స్ టిక్కెట్ దక్కించు కుంటారు. రాజకీయాలు మనకెందుకులే అనుకునే స్థాయి నుంచి రాజకీయాలే జీవిత పరమావధిగా కొందరు నాయకులు ముందుకు సాగుతున్నారు. అందుకు ఒకే కుటుంబం నుండి కనీసం ముగ్గురు లేదా నలుగురు వివిధ రాజకీయ పదవుల్లో కొనసాగడమే ఇందుకు ఉదాహరణ. మాజీ మం ఇంద్రారెడ్డి భార్య సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, తాండూరు ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్య కుటుంబాలు ఎప్పుడూ పదవుల కోసమే రాజకీయాల్లో వీరి కుటుంబాల్లో ఇద్దరు నుంచి నలుగురు చొప్పున ప్రజాప్రతినిధులుగా ఉన్నారు. రిజర్వేషన్లు కలిసి రావడంతో.. ఆయా కుటుంబాల్లో ప్రజాప్రతినిధులుగా కొనసాగే అవకాశం చిక్కింది. భర్త ఇంద్రారెడ్డి మరణంతో రాజకీయాల్లోకి వచ్చిన సబితా ఇంద్రారెడ్డి కాంగ్రెస్ ద్వారా రాజకీయ అరంగేట్రం చేశారు. వైఎస్ అధికారంలోకి రాగానే చేవెళ్ల చెల్లెమ్మగా పేరు సంపాదించారు. వైఎస్ మంత్రివర్గంలోనూ ఆ తరవాతా కూడా ఆమె మంత్రిగా కొనసాగారు. తరవాత మారిన పరిస్థితుల్లో టిఆర్ఎస్‌లో చేరి మళ్లీ మంత్రి అయ్యారు. ఆమె తనయుడు కార్తీక్ రెడ్డి కూడా టిఆర్ఎస్ నేతగా ఉన్నారు. రాజకీయాల్లో దశాబ్దాలుగా కొనసాగుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి కూడా అంతే . భార్యాభర్తలిద్దరూ పదవుల్లో ఉంటారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు వరుసగా రెండుసార్లు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ స్థానాన్ని దక్కించుకున్న ఆయన సతీమణి పట్నం సునీతారెడ్డి.. తరవాత కొత్త జిల్లాగా వికారాబాద్ ఏర్పడడంతో కోటిపల్లి జడ్పీటీసీగా గెలుపొందారు. హ్యాట్రిక్ చైర్‌పర్సన్‌గా వికారాబాద్ జెడ్పీ పగ్గాలు చేపట్టారు. ఎమ్మెల్సీగా కొనసాగిన మహేందర్‌రెడ్డి తమ్ముడు పట్నం నరేందర్‌రెడ్డి కొడంగల్ టీఆర్ఎస్ ఎమ్మెల్యేగా రేవంత్‌రెడ్డిపై గెలుపొందారు. చేవెళ్ల నియోజకవర్గం పరిధిలోని షాబాద్ మండలం జెడ్పీటీసీగా మహేందర్‌రెడ్డి సోదరుని కుమారుడు, టీఆర్ఎస్ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు పట్నం అవినాష్‌రెడ్డి ఉన్నారు. భార్య జెడ్పీ చైర్మన్‌గా, అన్న కొడుకు జెడ్పీటీసీలుగా గెలుపొందగా.. తమ్ముడు ఎమ్మెల్యేగా.. తాను ఎమ్మెల్సీగా కొనసాగుతున్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య తనయుడు కాలె శ్రీకాంత్‌కుమార్ మొయినాబాద్ జెడ్పీటీసీగా గెలుపొందారు. రంగారెడ్డి జిల్లా పరిషత్ ఉపాధ్యక్ష పదవి కోసం పోటీపడ్డారు. వికారాబాద్ జిల్లా పరిధిలోకి వచ్చే నవాబుపేట మండలం ఎంపీపీగా యాదయ్య రెండో కోడలు దుర్గాభవాని, స్వగ్రామం చించల్‌పేట నుంచి భార్య జయమ్మ సర్పంచ్‌గా ఉన్నారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తన కుమారుడు రవీందర్ యాదవ్‌ను కేశంపేట ఎంపీపీగా, కోడలును నియోజకవర్గంలోని ఓ గ్రామ సర్పంచిగా గెలుపించుకున్నారు. వికారాబాద్ జిల్లా తాండూరు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి తన తల్లి ప్రమోదీని రెడ్డిని వికారాబాద్ జెడ్పీటీసీగా పోటీ చేయించి గెలిపించుకున్నారు. ఇక మహేశ్వరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అయిన తీగల కృష్ణా రెడ్డి కోడలు అనితా రెడ్డిని రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గా గెలుపించుకున్నారు. మరో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి కొడుకు ప్రశాంత్ రెడ్డి.. ఐఎస్ సదన్ కార్పొరేటర్ గా ఉండగా ప్రస్తుతం ఎమ్మెల్యే బాబాయ్ మహేందర్ రెడ్డి మంగళపల్లి కో ఆపరేటివ్ చైర్మన్ గా కొనసాగుతున్నాడు. మొత్తంగా ఐదారు కుటుంబాల వారే తమ ఆధీనంలో రాజకీయాలను నడిపిస్తున్నారు. హైదరాబాద్ చుట్టుపక్కల వీరు ఉండడం కూడా కారణంగా చెప్పుకోవచ్చు.

ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుపై సర్కార్ దృష్టి

వాల్యూ అడిషన్ చేసేలా కార్యాచరణ

పనివేదిక సమర్పించాలని అధికారులకు సూచన

ఫుడ్ ప్రాసెసింగ్‌పై సమీక్షలో సిఎం జగన్ దేశాలు

అమరావతి,జూలై24(ఆర్ఎన్ఎ): పండించిన పంటను అమ్ముకునేందుకు రైతులు కష్ట పడకూడదని, సంబంధిత పంటల విషయంలో ఫుడ్ ప్రాసెసింగ్‌ను ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్‌పై ప్రఖ్యాత కంపెనీలతో టై అప్ చేసుకోవాలి. ఇబ్బందులు వస్తున్న పంటలను గుర్తించండి. వాటిని ప్రాసెసింగ్ చేసి... వాల్యూ ఎడిషన్ ఏం చేయగలమో ఆలోచనలు చేయండని ఆదేశించారు. దీని కోసం ప్రత్యేక శ్రద్ధ పెట్టి.. వచ్చే సీజన్ కల్లా ఫుడ్ ప్రాసెసింగ్‌కు ఏర్పాట్లు చేయాలన్నారు. శుక్రవారం ఆయన తాడేపల్లి తన క్యాంపు కార్యాలయంలో ఫుడ్ సింగ్‌కు తరలించాలన్నదానిపై అధికారులు ప్రాసెసింగ్‌పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. అరటి, చీనీ, టమోటా రైతులు ప్రతి ఏటా ఆందోళన చెందుతున్నారు. కనీస గిట్టుబాటు ధర రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతుల ప్రయోజనాలను కాపాడాలంటే.. ఎంత మేర కొనుగోలు చేయాలి, ఎంత మేర ఫుడ్‌ప్రాసెసింగ్ దృష్టిపెట్టాలని సీఎం పేర్కొన్నారు. దీని కోసం ఖర్చు ఎంత అయినా పర్వాలేదు.. కాని సమస్యకు పరిష్కారం ఉండాలని సీఎం జగన్ సూచించారు. ప్రతి ఏటా అరటి, చీనీ, టమోటా, ఉల్లి, నిమ్మలాంటి రైతులు కష్టాలు పడుతున్నారంటూ కథనాలు వస్తున్నాయి. మళ్లీ ఇలాంటి కథనాలు కనిపించకూడదు. ప్రతి ఏటా ఇలాంటివి పునరావృతం కాకూడదు. మిల్లెట్స్ ప్రాససింగ్‌పైన కూడా దృష్టిపెట్టండి. ఈ పంటల ప్రాసెసింగ్ చేయడానికి సంబంధించి ఎక్కడెక్కడ ఏం చేస్తున్నారో తనకు నివేదించాలని అధికారులను సీఎం జగన్ ఆదేశించారు. నెలరోజుల్లోగా దీనికి సంబంధించి కార్యాచరణ పూర్తికావాలన్నారు. అవసరమైన చోట్ల ఆర్బీకేల స్థాయిలోనే ప్రాథమిక స్థాయిలో ఫుడ్ ప్రాసెసింగ్ చేయాలి. మండల స్థాయిలో, నియోజకవర్గ స్థాయిలో అంచనాలు తయారు చేయాలని అధికారులను సీఎం వైఎన్ జగన్ ఆదేశించారు.

రైతులకు సేవల కోసమే వేదికల నిర్మాణం

సకాలంలో పూర్తి చేయాలి: ఇంద్ర

నిర్మల్,జూలై24(ఆర్ఎన్ఎ): వ్యవసాయాధికారులు అందుబాటులో ఉండి రైతులకు మరిన్ని సేవలందించేందుకు రైతు వేదికలు ఎంతగానో ఉపయోగపడుతా యని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. జిల్లాలో కొనసాగుతున్న రైతు వేదిక భవన నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. దసరాకల్లా నిర్మాణ పనులను పూర్తి చేయించి ప్రారంభానికి సిద్ధంగా ఉంచాలని స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధు లకు సూచిం చారు. అలాగే రైతులు సాగు చేసే పంటల వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని అన్నారు.పంటల వివరాలను సర్వే నంబర్ ప్రకారం ఏ పంట వేస్తున్నారో వాటి వివరాలను విస్తరణ అధికారి వద్ద కచ్చితంగా నమోదు చేసుకోవాలన్నారు. పంటల వివరాలను తప్పకుండా నమోదు చేసుకోవాలని అన్నారు. రైతులందరూ పంటల వివరాలను విస్తరణ అధికారులకు తెలుపాలని అన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసమే నియంత్రిత పంటల సాగును తెచ్చిందన్నారు. రైతులు పంట ఎంత విస్తీర్ణంలో వేశారో సిబ్బందికి తెలియజేయాలన్నారు. దీన్నిబట్టీ రైతు బంధుకు అర్హులను గుర్తిస్తామన్నారు. వాతావరణ సమతుల్యత కోసం హరితవనాలు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారంలో ప్రజలు పాల్గొని హరితవనాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.ల

బంగారం ధరలతో మహిళలకు గడ్డుకాలం

శ్రావణంలో పిసరంత కూడా కొనలేని దౌర్భాగ్యం

ధరల పరుగుతో కొనుగోళ్లపై తీవ్ర ప్రభావం

ముంబై,జూలై24(ఆర్ఎన్ఎ): శ్రావణమాసం కావడంతో దేశీయంగా బంగారానికి డిమాండ పెరగడంతో అమాంతంగా మరోమారు ధరలు కూడా పెరిగాయి. దీంతో గతంలో 50వేల మార్కును చేరుకుంటుందన్న వారి అంచనాలు మించి బంగారం ధరలు 52వేల మార్కును చేరుకున్నాయి. ఈ పెరుగుదల వల్ల అంతే ఒత్తిడిలో అమ్మకాలు కూడా తగ్గాయి. గత నాలుగైదు నెలలుగా అసలు బంగారం ధరలు పెరగడమే తప్ప తగ్గడం లేదు. ఈ ప్రభావం మహిళలపై బాగా పడింది. పసిడి కొనాలని మురిసే వారు ఇప్పుడు వెనక్కి తగ్గక తప్పడం లేదు. పెళ్లిళ్లు కూడా ఆగిపోవడంతో చాలామందికి బెంగలేకుండా పోయింది. అయితే ఇది ఎంతకాలమన్నది తెలియదు. మొత్తంగా ఇప్పుడుబంగారం ధరల్లో హెచ్చుతగ్గులు కొనసాగుతూనే ఉన్నాయి. గత రెండు రోజులుగా పరుగులు పెట్టిన పసిడి ధరకు మళ్లీ బ్రేక్ పడింది.. అంతర్జాయ మార్కెట్‌లో పెరిగినా.. దేశీయమార్కెట్‌లో బంగారం ధర భారీగా తగ్గింది. ఇక, హైదరాబాద్ మార్కెట్‌లో రూ.330 తగ్గడంతో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.51,140కు పడిపోగా.. 22 క్యారెట్ల బంగారం ధర కూడా తగ్గింది. 10 గ్రాముల బంగారం ధర రూ.330 తగ్గి.. రూ.46,850కి దిగివచ్చింది. మరోవైపు.. పసిడి దారిలోనే వెండి కూడా కిందకి దిగింది.. ఒకేరోజు ఏకంగా రూ.500 తగ్గడంతో.. కిలో వెండి ధర రూ.52,300కు పడిపోయింది. ఢిల్లీ మార్కెట్‌లో కూడా పసిడి ధర తగ్గింది.. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.250 తగ్గిం.. రూ.47,700కు పడిపోతే.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర కూడా రూ.250 తగ్గుదలతో రూ.48,900కు దిగొచ్చింది. అయితే.. అంతర్జాతీయ మార్కెట్‌లో పసిడి ధర పైకే కదిలింది.. పసిడి ధర ఔన్స్‌కు 0.66 శాతం పైకి కదలడంతో.. బంగారం ధర ఔన్స్‌కు 1812 డాలర్లకు చేరింది. అంతర్జాతీయ మార్కెట్‌లో పసిడి ధర పరుగులు పెడుతున్నా.. దేశీయంగా తగ్గడం శుభవార్త కానుంది. అగ్రరాజ్యం అమెరికాలో కరోనా వైరస్ విలయం, వైరస్ సంక్షోభం నుంచి గట్టెక్కేందుకు ప్రపంచ దేశాలు అమలు చేస్తున్న ఉద్దీపన చర్యలు, కరెన్సీ మారక విలువలు పడిపోవడం తదితర అంశాల ఊతంతో పసిడి రికార్డు పరుగు కొనసాగుతోంది. అంతర్జాతీయంగా ధోరణులను ప్రతిబింబిస్తూ దేశీయంగా తొలిసారిగా రూ.50,000 మార్కు దాటేసింది. అమెరికాలో కరోనా వైరస్ కేసులు భారీగా పెరుగుతుండటంతో సురక్షితమైన పెట్టుబడి సాధనంగా పసిడికి డిమాండ్ పెరుగుతోందని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ అనలిస్టు చెప్పారు. సాధారణంగా ఎకానమి, స్టాక్ మార్కెట్ల పరిస్థితులు బాగా లేనప్పుడు సురక్షిత సాధనంగా పసిడిలో పెట్టుబడులు పెట్టేందుకు ఇన్వెస్టర్లు ఎక్కువగా మొగ్గుచూపుతుంటారు. అయితే, ప్రస్తుతం బంగారం రేట్ల జోరుకు ఇదొక్కటే కారణం కాదని కూడా నిపుణులు తెలిపారు. యూరప్, అమెరికాలో ప్రకటిస్తున్న ఉద్దీపన చర్యల కారణంగా కీలక కరెన్సీలు క్షీణిస్తుండటం వల్లే బంగారం, వెండి రేట్లు పెరుగుతున్నాయని వివరించారు. మార్చి దాకా ఒక మోస్తరుగానే ఉన్న వెండి ధరలు ఆ తర్వాత పరుగందుకున్నాయి. ప్రపంచ దేశాలు కరోనా వైరస్‌పరమైన ఆంక్షలు సడలించే కొద్దీ పారిశ్రామిక కార్యకలాపాలు గణనీయంగా పుంజుకుంటాయన్న అంచనాలతో గత కొద్ది నెలల్లో వెండి రేటు గణనీయంగా పెరుగుతోందని చెప్పారు. భారీగా ర్యాలీ చేస్తున్న పసిడి, వెండి ధరల్లో కొంత కరెక్షన్ రావొచ్చని.. అయినప్పటికీ వచ్చే ఏడాది జూన్ నాటికి పుత్తడి ధర మరో 10 శాతం పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. అలాగే, వెండి రేటు కూడా కేజీకి రూ. 73,000-74,000 స్థాయికి చేరవచ్చని పేర్కొంటున్నారు. మరో మూడు, నాలుగు నెలల పాటు పసిడి, వెండి రేట్ల పెరుగుదలకు అనుకూల పరిస్థితులే ఉండొచ్చని చెప్పారు. ఒకవేళ వ్యాక్సిన్ వచ్చినా లేక ద్రవ్యోల్బణం భారీగా పెరిగి దాన్ని కట్టడి చేసేందుకు సెంట్రల్ బ్యాంకులు వడ్డీ రేట్లను పెంచాలని భావిస్తే బంగారం, వెండి రేట్లలో కొంత కరెక్షన్ ఉండొచ్చు. అయితే, అది ఎంతో కాలం ఉండకపోవచ్చు. ఎందుకంటే పసిడి, వెండి రేట్లు పెరిగేందుకు కారణాలు బలంగా ఉన్నాయని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో పసిడి రేటును మించి వెండి ధర మరింతగా పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు.

ఆయోధ్య భూమిపూజపై పిటిషన్ తిరస్కరణ

లక్నో:, జులై 24 అయోధ్యలో రామ మందిరం నిర్మించడానికి ఆగస్టు 5న నిర్వహించబోయే భూమిపూజ, శంకుస్థాపన కార్యక్రమాన్ని అడ్డుకోవాలంటూ దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని శుక్రవారం అలహాబాద్ హైకోర్టు తిరస్కరించింది. భూమిపూజవల్ల కరోనా నిబంధనలు ఉల్లంఘన జరుగుతుందనడానికి పిటిషన్‌లో సరైన ఆధారాలు లేవని, పిటిషనర్ పేర్కొన్న అంశాల ఆధారంగా తాము ఈ విషయంలో జోక్యం చేసుకోలేమని కోర్టు స్పష్టంచేసింది. ఆయోధ్యలో రామ మందిరం నిర్మాణం కోసం ఆగస్టు 5న భూమిపూజ నిర్వహిస్తున్నారని, ఈ కార్యక్రమానికి దాదాపు 300 మందిని ఆహ్వానించారని, దీనివల్ల కరోనా కట్టడికి కేంద్రం విధించిన సామాజిక దూరం నిబంధన ఉల్లంఘనకు గురవుతుందని ముంబైకి చెందిన సాకేత్ గోఖలే అనే సామాజికవేత్త అలహాబాద్ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం జోక్యం చేసుకునేందుకు నిరాకరించింది. కాగా, ఆయోధ్యలో భూమిపూజ కార్యక్రమానికి ప్రధాని నరేంద్రమోదీ కూడా హాజరుకానున్నారు.

ఓఎక్స్ఎల్ తరహా ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

-కరీంనగర్ పోలీస్ కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డి

కరీంనగర్, జులై 24 (నేటినిజం ప్రతినిధి): ఓఎక్స్ఎల్ తరహా ఆన్‌లైన్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డి అన్నారు. ఈ మధ్యకాలంలో ఓఎక్స్ఎల్‌తోపాటుగా ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, షాప్‌క్లూస్ పేరిట ఆన్‌లైన్‌లో జరుగుతున్న మోసాల సంఖ్య పెరుగుతున్నదని, వివిధ రూపాల్లో వస్తున్న ప్రకటనలు, లింక్‌లను తెరిచినట్లయితే మోసపోవడం తప్పదని, అన్నివర్గాల ప్రజలు ఇలాంటి తరహా మోసాల పట్ల అప్రమత్తంగా లేనట్లైతే లక్షలరూపాయల్లో నష్టపోతారని చెప్పారు.

వివిధ రకాల వస్తువుల క్రయ,విక్రయాలు, లాటరీలు, తక్కువవడ్డీకి రుణాలు, వీసాలు, బ్యాంక్ ఖాతాల వివరాలు, వివిధ రకాల ఆన్‌లైన్‌గేమ్‌ల ద్వారా ఎటియం, క్రెడిట్‌కార్డులు, ఫోన్‌పే, గూగుల్‌పేల ద్వారా మోసకారులు అమాయక ప్రజల అవసరాలు, ఆకర్షణీయమైన ప్రకటనతో ప్రలోభపెట్టి లక్షలాదిరూపాయల్లో మోసాలకు పాల్పడుతున్నారని చెప్పారు. తక్కువవ్యవధిలో రెట్టింపురాబడులు, ఎలాంటి విద్యార్హతలు లేకపోయినా ఉద్యోగఅవకాశం కల్పిస్తామనడం, ఇతరదేశాలకు వెళ్ళేందుకు తక్కువ ఖర్చులతో వీసాలను అందజేస్తామని, వివిధ రకాల వాహనాలు, వస్త

పురపాలక శాఖ ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు....

హరితహారం..రక్తదాన శిబిరం

వేములవాడ, జులై 24(నేటినిజం ప్రతినిధి):పురపాలక శాఖ మంత్రి వర్యులు గౌరవ కె తారకరామారావు గారి జన్మదినం సందర్భంగా శుక్రవారం వేములవాడ మున్సిపల్ పాలక వర్గ సభ్యుల సహకారంతో ముందుగా హరితహారం కార్యక్రమాన్ని చేపట్టామని మున్సిపల్ అధ్యక్షురాలు రామతీర్థపు మాధవి రాజు పేర్కొన్నారు.

అనంతరం మున్సిపల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో వైస్ చైర్మన్ మధు రాజేందర్, కౌన్సిలర్లు నిమ్మ శెట్టి విజయ్, మారంకుమార్, నీలం శేఖర్, గోలి మహేశ్, మున్సిపల్ సిబ్బంది పెంట శ్రీనివాస్ అనిల్, శేఖర్, శ్రీనివాస్ లతో పాటు మహాలక్ష్మీ యూత్ సభ్యులు 25 మంది యువకులు రక్తదానం చేశారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మట్ట శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు, నరాల శేఖర ,కొండ పావని ,టీఆర్ఎస్ నాయకులు కట్కూరి శ్రీనివాస్ , కొండ నర్సయ్య సర్వర్ అలీ , మున్సిపల్ సిబ్బంది, మహాలక్ష్మీ యూత్ సభ్యులు పాల్గొన్నారు

విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేసిన కౌన్సిలర్లు

వేములవాడ, జులై 24(నేటినిజం ప్రతినిధి): వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజపల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమికోన్నత ,జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల లో శుక్రవారం విద్యార్థులకు వేములవాడ మున్సిపల్ 1,2వార్డు కౌన్సిలర్లు సంగ హన్మవ్వ స్వామి,జయ సలీమ్ పాఠ్య పుస్తకాలు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ విద్యార్థులు కష్ట పడి కాకుండా ఇష్టపడి చదవాలని, తల్లిదండ్రుల కళలను సాకారం చేయాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మధుకర్ ,రాజయ్య టీఆర్ఎస్ నాయకుడు గుడిసె సదానందం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్వరాష్ట్రంలో రైతులకు ప్రత్యేక గుర్తింపు...

3వ వార్డులో రైతు వేదిక నిర్మాణానికి భూమి పూజ
- మున్సిపల్ అధ్యక్షురాలు రామతీర్థపు మాధవి రాజు

వేములవాడ, జులై 24(నేటినిజం ప్రతినిధి): స్వరాష్ట్రంలో రైతులకు ప్రత్యేక గుర్తింపును ఇస్తూ అన్ని రంగాల్లో రైతన్న ఎదగాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు వేదిక నిర్మాణాన్ని చేపట్టారని మున్సిపల్ అధ్యక్షురాలు రామతీర్థపు మాధవి రాజు పేర్కొన్నారు.

శుక్రవారం మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లి మూడవ వార్డు లో ఇందిరా నగర్ కాలనీలో రైతు వేదిక నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు సారథ్యంలో రైతు వేదిక నిర్మాణం పూర్తి చేసి అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. రైతు వేదిక నిర్మాణానికి స్థలాన్ని అందించిన భూ యజమాని చీమల మల్లేశం కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ రైతు వేదిక నిర్మాణంతో రైతులు తమ సలహాలు, సూచనలు వేదిక ద్వారా పంచుకునే విధంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ వైస్ చైర్మన్ మధు రాజేందర్, కౌన్సిలర్లు సలీం విజయ, నిమ్మ శెట్టి విజయ్ ,సంగ హన్మవ్వ స్వామి, కొండ పావని నర్సయ్య , మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం హన్మండ్లు, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పుల్కం రాజు, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి,గుడిసె సదానందం , అగ్రికల్చర్ అధికారులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు, శాత్రారాజుపల్లి రైతులు పాల్గొన్నారు.

ఆటోమోటివ్ సేవలో 5 ఏళ్లు పూర్తి చేసుకున్న నెక్సా

హైదరాబాద్, జులై 24తమారుతి సుజుకికి చెందిన గేమ్ ఛేంజర్ ప్రీమియం రిటైల్ నెట్‌వర్క్ అంటే మన అందరికి గుర్తుకు వచ్చేది నెక్సా. దాదాపు 1.1 మిలియన్ల మంది వినియోగదారులకు గత ఐదేళ్లుగా అద్భుతమైన సేవలు అందిస్తోంది నెక్సా. వినియోగదారులకు అంతర్జాతీయ స్థాయి కార్ల కొనుగోలు అనుభవాన్ని అందిస్తూ.. ఎప్పటికప్పుడు వినూత్న సాంకేతిక పరిజ్ఞానంతో దూసుకుపోతోంది.

అన్నింటికి మించి నెక్సా బ్రాండ్లు ప్రపంచ జీవనశైలికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. 200కి పైగా నగరాల్లో దాదాపు 370 కి పైగా షోరూమ్‌లతో నెక్సా 3 వ అతిపెద్ద రిటైల్ ఆటోమొబైల్ బ్రాండ్‌గా గుర్తింపు పొందింది (వాల్యూమ్ పరంగా). నెక్సా ప్రపంచంలోకి వచ్చే ప్రతి ఒక్క వినియోగదారుడికి ప్రీమియం అనుభవాన్ని అందించడం ద్వారా క్రియేటింగ్ ద న్యూ టు ఇన్‌స్పైర్ ద నెక్స్ట్ అనే సిద్ధాంతాన్ని నమ్ముతూ దూసుకువెళ్తోంది. ఈ సందర్భంగా మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్ మార్కెటింగ్ అండ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ శశాంక్ శ్రీవాస్తవ మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ.. భారతదేశంలో ఒక ఆటోమొబైల్ సంస్థ కార్లను అమ్మడం అనే ప్రక్రియను దాటి, రిటైల్ అనుభవాన్ని కొత్త ఫార్మాట్ సృష్టించడానికి నెక్సా చేసిన మొదటి ప్రయత్నాన్ని సూచిస్తుంది.

కేటీఆర్‌కు బందూక్ లక్ష్మణ్ అరుదైన కానుక

బర్త్‌డే సందర్భంగా అందించిన దర్శకుడు

హైదరాబాద్,జూలై 24(ఆర్ఎన్ఎ): కేటీఆర్ బర్త్ డే సందర్భంగా ట్వంటీఫోర్ క్రాఫ్ట్స్ తెలంగాణా వాల్లతో బందూక్ చిత్రాన్ని రూపొందించిన లక్ష్మణ్..కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా అరుదైన కానుకని రూపొందించినట్టు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. కేటీఆర్ జన్మదినమైన 24.07.76 రోజుతో కూడిన వివిధ కరెన్సీ నోట్లను గత రెండు సంవత్సరాలుగా సేకరించి ఈ 2020 జూలై 24న కేటీఆర్ 44వ పుట్టినరోజున అందజేస్తున్నట్టు తెలిపారు. బందూక్ లక్ష్మణ్ రూపాయి నోటు, ఐదు రూపాయల నోటు, పదిరూపాయల నోటు, ఇరవై రూపాయల నోటు, యాభై రూపాయల నోటు, వంద రూపాయలు, రెండువందల రూపాయల నోట్ల వరకూ 24.07.76 ఒకే నంబర్ గల నోట్లని సేకరించారు. దీంతో పాటు కేటీఆర్ చింతమడకలో బుడిబుడి అడుగులు వేసింది మొదలు నేటి యువనాయకుడుగా ప్రపంచస్థాయిలో ఎదిగే వరకూ ప్రతీ మధురమైన క్షణాన్ని ఫొటోల రూపంలో సేకరించి, వాటిని చింతమడకలోని కేసీఆర్ ఇంటి బ్యాగ్రౌండ్‌తో అందమైన ఫొటో ఫ్రేముగా రూపొందించి వాటిలో 240776 అంకె కలిగిన కరెన్సీ నోట్లని పొందుపరిచిన తీరు కేటీఆర్ అభిమానులని అలరిస్తుంది. ఎన్నో ప్రయాసలకోర్చి సేకరించిన ఈ అరుదైన కానుకని కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా అందజేస్తున్నందుకు బందూక్ లక్ష్మణ్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఆసుపత్రిలో సౌకర్యాల కొరత రాకూడదు

జిల్లా ఆస్పత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి

వనపర్తి,జూలై24(ఆర్ఎన్ఎ): జిల్లా దవాఖానలో సమస్యలు రాకుండా వసతులు మెరుగు పర్చాలని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి సూచించారు. జిల్లా దవాఖానలో ఏం కావాలో వివరాలు ఇవ్వాలన్నారు. వెంటిలేటర్లను వినియోగంలోకి తీసుకురండని సూచించారు. కరోనా విపత్తులో వైద్య సిబ్బంది చేస్తున్న సేవలు ఎంతో గొప్పవన్నారు. వైద్యం కోసం వచ్చే ప్రజలకు ఇబ్బంది రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. దవాఖానలో అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అనంతరం కలెక్టరేట్ లో వివిధ ప్రభుత్వ పథకాలపై సమీక్ష నిర్వహించారు. వనపర్తి పట్టణ అభివృద్ధి కోసం కావాల్సిన మౌలిక సదుపాయాల గురించి కలెక్టర్ యాస్మిన్ భాషాను అడిగి తెలుసుకున్నారు. అలాగే హరితహారం కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు.

అలాగే రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలి. డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. రైతు వేదికల నిర్మాణం వేగవంతం చేసి దసరాకు అన్నీ సిద్ధం చేయాలన్నారు. మున్సిపాలిటీలో ఉన్న ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

బ్రాండ్ ఇమేజ్ సృష్టించుకున్న కెటిఆర్

-బర్డ్ డే సందర్భంగా అభినందించిన మంత్రి తలసాని

హైదరాబాద్,జూలై 24(ఆర్ఎన్ఎ): తన పనితీరుతో మంత్రి కేటీఆర్ ఒక బ్రాండ్ ఇమేజ్‌గా నిరూపించుకు న్నారని పశు సంవర్ధశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా నగరంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకలలో మంత్రి పాల్గొన్నారు. ముందుగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆధ్వర్యంలో యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కరరెడ్డి స్టేడియంలో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరాన్ని మంత్రి తలసాని,మరో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం సనత్‌నగర్‌నియోజక వర్గంలోని కళాసిగూడ ప్రభుత్వపాఠశాలలో జిల్లా విద్యాశాఖాధికారి వెంకటనర్సమ్మతో కలిసి విద్యార్థులకు పుస్తకాలుపంపిణీ చేశారు. పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. స్థానిక కార్పొరేటర్ అత్తెల్లి అరుణాగౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేక్‌ను తలసాని కట్‌చేశారు. మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా టీఆర్ఎస్‌వి రాష్ట్ర అధ్యక్షుడు గెల్లి శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో టీఆర్ఎస్ భవన్‌లో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని మంత్రి తలసాని ప్రారంభించారు. నాంపల్లిలోని నీలోఫర్ హాస్పిటల్‌లో టీఆర్ఎస్ పార్టీఇన్‌చార్జి ఆనంద్‌గౌడ్ ఆధ్వర్యంలో రోగులకు ఎమ్మెల్సీ ప్రభాకర్‌తో కలిసి తలసాని పండ్లనుపంపిణీ చేశారు. అదే విధంగా గన్‌ఫౌండ్రీ కార్పొరేటర్ మమతా సంతోష్ గుప్తా ఆధ్వర్యంలో కోఠిలోని వె టర్నరీ హాస్పిటల్‌లో రోగులకు, సిబ్బందికి పండ్లు, చీరలను పంపిణీ చేశారు. బేగంబజార్ ఛత్రిలో టీఆర్ఎస్ నాయకులు నందు బిలాల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి తలసాని కేక్‌కట్‌చేశారు. అంతకు ముందు మంత్రి తలసాని కేటీఆర్‌ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

మరో 16 ఇంజనీరింగ్ కాలేజీల మూసివేత

-త్వరాలోనే జాబితా ప్రకటించనున్న జెఎన్‌టియూ

హైదరాబాద్,జూలై 24(ఆర్ఎన్ఎ): కొన్నేళ్ళ క్రితం తెలంగాణలో కుప్పలుతెప్పలుగా ఇంజనీరింగ్ కాలేజీలు ఏర్పాటయ్యాయి. అయితే ఆయా కాలేజీల్లో మౌలిక వసతులు, బోధన సరిగా లేకపోవడం వల్ల కొన్నింటిని ప్రభుత్వం మూసివేసింది. తాజాగా తెలంగాణలో 16 ఇంజనీరింగ్ కాలేజీలు మూసివేయాలని నిర్ణయించింది. దీని వల్ల 3800 సీట్లు పైగా తగ్గిపోనున్నాయి. గత కొన్నేళ్ళుగా ఈ కాలేజీల్లో చాలా తక్కువస్థాయిలో అడ్మిషన్లు జరిగాయని జెఎన్టీయూ హెచ్ రిజిస్ట్రార్ మంజూర్ హుస్సేన్ తెలిపారు. ఈ కాలేజీలన్నీ వివిధ జిల్లాల్లో వున్నాయని ఆయన అన్నారు. అడ్మిషన్లు లేకపోవడం వల్ల ఈ కాలేజీల నిర్వహణకు యాజమాన్యాలకు తలకుమించిన భారంగా మారింది. దీనికితోడు ఫీజు రీఎంబర్స్ మెంట్ కూడా ఆలస్యంగా రావడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తమ దృష్టికి తెచ్చాయన్నారు. కరోనా వైరస్ కారణంగా కాలేజీలను పరిశీలించాల్సి వుందన్నారు. వివిఽధ ఇంజనీరింగ్ కాలేజీల్లో వసతుల గురించి ఫిర్యాదులు వచ్చాయని, కరోనా పరిస్థితులు అదుపులోకి వచ్చిన తర్వాత మాత్రమే కాలేజీలు తెరిచేందుకు అనుమతులు ఇస్తామన్నారు. మూసివేసే కాలేజీలకు సంబంధించి అడ్మిషన్ల ప్రక్రియ వుండద న్నారు. అంతేకాదు మూసివేయనున్న కాలేజీ క్యాంపస్ లను హాస్టళ్ళు, పెయింగ్ గెస్ట్ రూంలుగా మార్చనున్నారు. అద్దెకు తీసుకున్న భవనాలను తిరిగి యజమానులకు అప్పగించనున్నారు. ఈ మూసివేయనున్న కాలేజీల జాబితాను జేఎన్టీయూహెచ్ త్వరలో ప్రకటించనుంది.

కరోనా భయం వీడండి

జాగ్రత్తగా ఉంటే వైరస్ దరికి రాదు
రోగనిరోధక శక్తి పెంచుకోవాలి
మరో నాలుగు వారాలు జాగ్రత్తగా ఉండాలి
ప్రజలకు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పిలుపు

వరంగల్,జూలై 24(ఆర్ఎన్ఎ): కరోనా భయం వీడండి...సర్కార్‌తో పాటు ప్రజాప్రతినిధులుగా మేం అభయం ఇస్తున్నాం....కేవలం భయంతోనే చాలా మంది ఇబ్బందులు పడుతున్నారని పంచాయితీ, గ్రామీణాభి వృద్ధిశాఖ మంత్రి ఎర్రబెల్లిదయాకర్‌రావు అన్నారు. కాస్త రోగనిరోధక శక్తిని పెంచుకుంటే చాలని, ఎలాంటి భయాలు అక్కరలేదన్నారు. మరో నాలుగు వారాలు మరింత జాగ్రత్తగా ఉందాం...అంటూ ఎర్రబెల్లి ప్రజలకు పిలుపునిచ్చారు. కరోనా వైరస్ విస్తృతి నేపథ్యంలో వైరస్ నివారణ, పెంచాల్సిన వైద్య సదుపాయాలపై వరంగల్‌రూరల్ జిల్లా పర్వతగిరి నుంచి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి రాష్ట్ర గిరిజన సంక్షేమం, మహిలా శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్, ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్‌భాస్కర్‌తో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, అధికారులు ఈ టెలికాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ కరోనా వైరస్ విస్తృతి రోజురోజుకూ పెరుగుతన్నదని అన్నారు. నగరాలకు, జనసమ్మర్ధం అధికంగా ఉండే ప్రాంతాల నుంచి క్రమేణా పట్టణాలు, గ్రామాలకు విస్తరించి సామాజిక సమస్యగా పరిణమిస్తున్నదని చెప్పారు. ప్రజల కోసం పనిచేస్తున్న డాక్టర్లు, పోలీసులు, అధికారులు, రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులం దరికీ ఈ వ్యాధి ప్రబలుతున్నదని అన్నారు. ఈ దశలోనే ప్రజలు మరింత అప్రమత్తగా ఉండాలని పిలుపునిచ్చారు. మరో నాలుగు వారాలపాటు మనమంతా మరింత జాగ్రత్తగా ఉందామన్నారు. కరోనా మహమ్మారి నుంచి మనల్నిమనం రక్షించుకుందామన్నారు. ఆరోగ్య, రోగనిరోధకశక్తిని పంచే ఆహారాన్ని వేడిగా తీసుకుందామని చెప్పారు. కరోనా వైరస్‌కంటే భయంతోనే ఎక్కువ మంది ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కోవిడ్‌కి భయడాల్సిన వనిలేదు. కొన్నిజాగ్రత్తలతో సులువుగా కోలుకోవచ్చని తెలిపపారు. ఇప్పటి దాకా కరోనా బారిన ఉంచి కోలుకున్నవారే ఇందుకు నిదర్శనమని అన్నారు. కాగా కల్లాలు,గోదాములు, రైతువేదికలు మూడు నెలల్లోనే పూర్తిచేయా లని మంత్రి ఎర్రబెల్లి అధికారును ఆదేశించారు. సీఎం కేసీఆర్ కరోనా కష్టకాలంలోనూ ప్రజల సంక్షేమాన్ని, అభివృద్ధిని మిర్చిపోలేదన్నారు. అందుకనుగుణంగా అధికారలుఉ రైతు వేదికలు, కల్లాలు, గోదాముల నిర్మాణాలను ఎట్టిపరిస్థితుల్లోనూ 3 నెలల్లో పూర్తిచేయాలని ఆదేశించారు.

కేటీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పర్వతగిరిలోని తన ఇంటి ఆవరణలో భార్య ఉషాతో కలిసి మొక్కలు నాటిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

రక్షణరంగంలో ఇజ్రాయిల్ సహకారం

ఇరు దేశాల రక్షణ మంత్రులు టెలిఫోన్ చర్చలు
ట్విట్టర్ ద్వారా వెల్లడించిన రాజ్‌నాథ్ సింగ్

న్యూఢిల్లీ,జూలై24(ఆర్ఎన్ఎ): భారత దేశం, ఇజ్రాయెల్ మధ్య రక్షణరంగంలో సహకారంపై ఇరు దేశాల రక్షణ మంత్రులు టెలిఫోన్ ద్వారా శుక్రవారం చర్చించారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ట్విటర్ వేదికగా ఈ వివరాలను వెల్లడించారు. ఇజ్రాయెల్ రక్షణ మంత్రి బెన్నీ గాంట్జ్‌తో టెలిఫోన్ ద్వారా చర్చించాను. ఇరు దేశాల మధ్య రక్షణ సహకారం ప్రగతి గురించి సమీక్షించాను అని రాజ్‌నాథ్ సింగ్ ట్వీట్ చేశారు.

ప్రస్తుతం వేధిస్తున్న కోవిడ్-19 మహమ్మారి గురించి, ఈ పీడపై పోరాడ వలసిన తీరు గురించి చర్చించినట్లు పేర్కొన్నారు. చైనా, పాకిస్థాన్‌లతో భారతదేశానికి ఎదురవుతున్న సవాళ్ల నేపథ్యంలో ఇజ్రాయెల్ రక్షణ మంత్రితో రాజ్‌నాథ్ చర్చలకు ప్రాధాన్యం ఉంది. భారతదేశ నిఘా వ్యవస్థను మరింత పటిష్టం చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. రక్షణశాఖకు అత్యవసర ఆర్థిక అధికారాలను ఇవ్వడంతో

ఇజ్రాయెల్ నుంచి హెరోన్ సర్వైలెన్స్ డ్రోన్లు, స్పైక్ యాంటీ ట్యాంక్ గైడెడ్ మిసైల్స్‌ను కొనేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. హెరోన్ మానవ రహిత ఏరియల్ వెహికల్స్ ఇప్పటికే మన దేశ త్రివిధ దళాల్లో ఉన్నాయి. వీటిని లడఖ్ సెక్టర్‌లో ఉపయోగిస్తున్నారు.

వారబందీ పద్ధతిలో నీటి విడుదల: మంత్రి

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి సరస్వతీ కాలువకు పూజలు చేసి నీటిని విడుదల చేసిన మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

నిర్మల్,జూలై24(ఆర్ఎన్ఎ): వానకాలం పంటలకై వారబందీ పద్ధతిలో నీటిని విడుదల చేస్తున్నామని అటవీశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నుంచి శుక్రవారం సరస్వతి కాలువకు నీటిని విడుదల చేశారు. పూజలు చేసి నీళ్లు వదిలారు. పోచంపహాడ్ వద్ద ప్రత్యేక పూజలు చేసి, స్విచ్ నొక్కి మంత్రి కాలువ నీళ్లను వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. . 35 వేల ఎకరాలకు పైగా చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందిస్తామని పేర్కొన్నారు. రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సరస్వతి కెనాల్ నీటితో చెర్లను కూడా నింపు కోవాలని మంత్రి రైతులకు సూచించారు.

47వ డివిజన్ లో సైడ్ డ్రైన్ నిర్మాణానికి శంఖుస్థాపన

కరీంనగర్ జూలై 24:నగరంలో 47వ డివిజన్ పరిధిలోని గాయత్రీ నగర్ రోడ్ నెంబర్ 2లో సైడ్ డ్రైనేజి నిర్మాణానికి నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, 47వ డివిజన్ కార్పొరేటర్ మహమ్మద్ శర్ఫుద్దీన్ లు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ 47వ డివిజన్ అభివృద్ధి కోసం విరివిగా నిధులు మంజూరు చేస్తామని చెప్పారు. డివిజన్ అభివృద్ధే లక్ష్యం గా పని చేస్తున్న కార్పొరేటర్ శర్ఫుద్దీన్ ను అభినందించారు. మేయర్ సునీల్ రావును కార్పొరేటర్ శర్ఫుద్దీన్ శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎఇ వాణి, డివిజన్ పెద్దలు పాల్గొన్నారు

రాజధాని బిల్లులపై గవర్నార్ న్యాయసలహాలు

అమరావతి,జూలై24(ఆర్ఎన్ఎ): రాజధాని బిల్లులపై గవర్నర్ విశ్వభూషన్ హరిచందన్ న్యాయ సలహాలు తీసుకుంటున్నారు. గురు,శుక్రవారాలు రెండు రోజులు సీనియర్ న్యాయవాదుల అభిప్రాయాలను రాజ్‌భవన్ అధికారులు తెలుసుకున్నారు. ప్రభుత్వం నుంచి వచ్చిన వెంటనే పక్రియను రాజ్‌భవన్ ప్రారంభించింది. విభజన చట్టంతో బిల్లులు ముడిపడి ఉన్నాయని, రాష్ట్రపతికి పంపాలని విపక్షాలు విజ్ఞప్తి చేశాయి. సీనియర్ న్యాయవాదులు, రాజ్యాంగ నిపుణులతో చర్చల తర్వాత రెండు రోజుల్లో బిల్లులపై గవర్నర్ నిర్ణయం తీసుకోనున్నారు. ఏపీ రాజధాని బిల్లులు అటు తిరిగి.. ఇటు తిరిగి మళ్లీ రాజ్‌భవన్‌కు చేరాయి. రాజధాని బిల్లులు ఆమోదించినట్లేనని, గవర్నర్ ఆమోదం కోసం ప్రభుత్వం గతంలో రాజ్‌భవన్‌కు పంపింది. అయితే వాటిని పరిశీలించిన గవర్నర్ న్యాయపరిశీలన కోసం [illegible] మరోవైపు ఈ బిల్లులపై పీఎంవో ఆరా తీయడం [illegible]

Printed, Published and owned by V. DEVADAS at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.
Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas, Ph.No.040- 2766 2477.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.